ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
పల్నాడు జిల్లా వార్తలు
5
ఆదివారం 31 ఆగస్టు 2025



పుష్కలంగా.. ఎరువులు


యూరియా నిల్వ

- సొసైటీలు, ఆర్‌ఎస్కేల్లో విక్రయాలు
- 11,619 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ
- ఎరువుల షాపుల్లో కలెక్టర్, ఎస్పీ తనిఖీలు

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

జిల్లాలో ఎరువులు పుష్కలంగా ఉన్నాయి. కేటాయించిన నిల్వల్లో 30 శాతం వ్యాపారులకు, 70 శాతం సొసైటీలు, రైతు సేవా కేంద్రాల(ఆర్‌ఎస్కే)కు సరఫరా చేసి విక్రయిస్తున్నారు. అన్ని రకాల ఎరువులు 52,790 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు జేడీ జగ్గారావు తెలిపారు. యూరియా 11,619, డీఏపీ 8,946, ఎంవోపీ 1,975, కాంప్లెక్స్ ఎరువులు 30,250, ఎస్ఎస్‌పీ 2,516 మెట్రిక్ టన్నుల ఎరువుల నిల్వలు ఉన్నాయి. సొసైటీలకు డీఏపీ 2,129, ఎంవోపీ 120, యూరియా 5,450.71 మెట్రిక్ టన్నులు సరఫరా చేశారు. ఆర్‌ఎస్కేలకు డీఏపీ 475, యూరియా 3,244 మెట్రిక్ టన్నులు సరఫరా చేశారు. సొసైటీల్లో ఎరువుల విక్రయాల్లో రాజకీయ నాయకుల జోక్యంతో సమస్యలు నెలకొంటున్నాయి. ఎరువుల కొరత ఏర్పడుతుందన్న ఆందోళనతో రైతులు అవసరం ఉన్నా లేకున్నా ముందుగా కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నారు. వ్యవసాయ అధికారులు, కలెక్టర్ నియమించిన టాస్క్‌ఫోర్సు కమిటీలు ఎరువుల విక్రయాలపై పర్యవేక్షణ ఉంచితే సమస్య నుంచి రైతులు గట్టెక్కుతారు. ఈ దిశగా రానున్న 60 రోజుల (మిగతా 6వ పేజీలో)

అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు : కలెక్టర్

నరసరావుపేటలో ఎరువుల స్టాక్ పాయింట్ గోదాములను కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ కంచి శ్రీనివాసరావు శనివారం తనిఖీ చేశారు. పట్టణంలోని మల్లమ్మ సెంటర్‌లోని శ్రీనివాస తిరుమల ఫర్టిలైజర్స్ షాపులో తనిఖీల్లో 108 బస్తాల యూరియా తేడా ఉండటాన్ని గుర్తించి విక్రయాలను నిలిపివేయించారు. డీలర్లు రైతుల చిరు నామా, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో మధులత తదితరులు ఉన్నారు.


ఎరువుల షాపులో తనిఖీలు చేస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు, ఎస్పీ శ్రీనివాసరావు

పేదలకు.. తోడ్పాటు



రాజధాని అమరావతి పరిధిలో భూమిలేని పేదలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు సీఆర్‌డీఏ సిద్ధమైంది. గతంలో కూలి పనులతో జీవనం సాగించే ఎందరో పేదలు ఉపాధి లేక అల్లాడుతున్నారు. ఆర్థిక సమస్యలతో జీవనం కనాకష్టంగా మారింది. వీరి సంక్షేమానికి రీ సెటిల్ మెంట్ యాక్షన్ ప్లాన్ (ఆర్‌ఏపీ)కు సీఆర్‌డీఏ శ్రీకారం చుట్టింది. కూలీల సొంతింటి కలను నెరవేర్చడంతో పాటు విద్య, వైద్యం, ఉపాధి కల్పనను మెరుగు పరచడంపై ప్రధానంగా దృష్టి సారించ నుంది. దీనికి అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనుంది. రాష్ట్ర ప్రభుత్వం తర పున భూమి లేని పేదల కోసం పలు సంక్షేమ కార్యక్రమాలను చేపట్టింది.

- ఆర్థిక భరోసాకు సీఆర్డీఏ ప్రణాళిక
- రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్‌కు శ్రీకారం
- రాజధానిలో భూమిలేని వారి సంక్షేమంపై దృష్టి
- పేదలకు సొంతిల్లు, విద్య, వైద్యం, ఉపాధి కల్పనకు చర్యలు

(ఆంధ్రజ్యోతి, అమరావతి)

రాజధాని అమరావతిలో భూమి లేని పేదల కోసం రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్(ఆర్‌ఏపీ)కి సీఆర్‌డీఏ శ్రీకారం చుట్టింది. అమరావతి ఇంటిగ్రేటెడ్ అర్బన్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఏఐయూడీపీ) కార్యక్రమంలో అంతర్భాగంగా రీసెటిల్‌మెంట్ పాలసీని రూపొందించిన సంగతి తెలిసిందే. ఇదేక్రమంలో భూమి లేని పేదల అభ్యున్నతి, సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసింది. రాజధానిలో భూమిలేని పేదలను హౌస్ హోల్డ్ సర్వే ద్వారా గుర్తిస్తారు. 2015, ఆ తర్వాత వార్షిక కౌలు వంటి వాటిని కూడా సమీక్షిస్తారు. రాజధానిలో అంతర్భాగంగా ఉన్న 29 గ్రామాల పరిధిలో భూమిలేని పేదలు జీవనోపాధిని కోల్పోతున్నారు. దీనిని దృష్టిలో (మిగతా 8వ పేజీలో)



బడ్జెట్‌లో కేటాయింపులు

2025-26 ఆర్థిక సంవత్సరానికి భూమిలేని రాజధాని పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.120.16 కోట్ల బడ్జెట్‌ను కేటాయించింది. ఒక్క పెన్షన్లకే రూ.114 కోట్లు, సోషియో ఎకనమిక్ సర్వేకు రూ.50 లక్షలు, సోషల్ ఆడిట్‌కు రూ.15 లక్షలు, ఎన్‌జీవో నియామకానికి రూ.39 లక్షలు, స్టేక్ హోల్డర్ కన్సల్టేషన్స్‌కు రూ.10 లక్షలు, ఎస్‌ఏసీ సపోర్ట్‌కు రూ.5 కోట్లు, జాబ్‌మేళాల నిర్వహణకు రూ.2 లక్షలు చొప్పున బడ్జెట్ కేటాయించారు. భూమిలేని కార్మికుల డేటా కోసం సెప్టెంబరు 25 నాటికి సర్వే చేయాలని నిర్ణయించారు. చదువుకున్న పిల్లలకు స్కిల్ డెవలప్‌మెంట్ ట్రైనింగ్ కోసం సంస్థల ఎంపికను అక్టోబరు, 2025 నాటికి పూర్తి చేయాలని, ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్న వారి కోసం సోషియో ఎకనమిక్ స్టడీని అక్టోబరు 2025కి పూర్తి చేయాలని భావిస్తున్నారు. ప్రతి నెలా జాబ్ మేళాలు నిర్వహించాలని, ప్రతి త్రైమాసికానికి ఒక సారి కమ్యూనిటీ కోఆర్డినేషన్ మీటింగ్స్ నిర్వహించాలని, ప్రతి వారం గ్రీవెన్స్ డేలను పెట్టి అర్జీలను స్వీకరించాలని నిర్ణయించారు.

ఆటోమ్యుటేషన్‌కు అవాంతరాలు



- పట్టిపీడిస్తోన్న సాంకేతిక సమస్యలు
- పరిష్కారంపై అధికారుల్లో కొరవడిన స్పష్టత
- సీసీఎల్‌ఏ వద్దకు వెళ్లినా ఫలితం శూన్యం
- భూముల కన్వర్షన్‌కు యజమానుల తిప్పలు

గుంటూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): భూముల ఆటోమ్యుటేషన్‌లో సాంకేతిక సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. దీంతో పారిశ్రామిక అవసరాల కోసం వ్యవసాయ భూములను రిజిస్ట్రేషన్ చేయించుకున్న యజమానులు వ్యవసాయేతర భూములు(నాలా) చార్జీలు చెల్లించేందుకు వీలు కావడం లేదు. దీంతో అనుకున్న పరిశ్రమలను పెట్టలేకపోతున్నారు. మరోవైపు రిజిస్ట్రేషన్, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తోన్నారు. కలెక్టరేట్‌లో కొద్దిమంది ఉన్నతాధికారులకు తప్ప రెవెన్యూలో ఎవ్వరికి దీనిపై స్పష్టమైన అవగాహన లేకపోవడంతో భూముల కన్వర్షన్ కోసం వాటి యజమానులు నానా తిప్పలు పడుతున్నారు. మంగళగిరిలో ఓ సంస్థ నలుగురు డైరెక్టర్ల పేర్లతో నాలుగు ఎకరాల భూమిని కొనుగోలు చేసింది. ఆ సంస్థ రిజిస్ట్రేషన్ చేసుకోగా ఆటోమ్యుటేషన్‌లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దాంతో ఆ ఫరంలోని నలుగురు పేర్లతో నాలుగు ఎకరాల చొప్పున అడంగల్‌లో 16 ఎకరాలుగా నమోదైంది. వెబ్‌ల్యాండ్‌లోనూ ఇదే పరిస్థితి తలెత్తింది. దీంతో ఆ ఫరం డైరెక్టర్లు తొలుత రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సంప్రదించగా అక్కడి అధికారులు స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ డీఐజీ వద్దకు పంపించారు. అక్కడి అధికారులు ఈ సమస్య తమది కాదని సీసీఎల్‌ఏ(భూ పరిపాలన ముఖ్య కమిషనర్) కార్యాలయానికి పంపించారు. వారు తిరిగి తహసీల్దార్ వద్దకు వెళ్లమన్నారు. ఇలా ఇప్పటికే ఆరు నెలలకు పైగా సమయం గడిచింది. ఇలా ఆటోమ్యుటేషన్ సక్రమంగా జరగక గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలువురు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఆందోళన అవసరం లేదు : డీఆర్వో

ఆటోమ్యుటేషన్‌లో సాంకేతిక సమస్యలు ఉన్నట్లు గుంటూరు జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ఎస్‌కే ఖాజావలి అంగీకరించారు. మీ-సేవలో దరఖాస్తు చేసుకునేటప్పుడే ఖాతాదారులు అందరి పేర్లతో కలిపి కాకుండా ఎక్కడో ఒక చోట భూమి విస్తీర్ణాన్ని పేర్కొంటున్నారని, దీనివల్ల ఆటోమ్యుటేషన్ సరిగా జరగక ఆ ఫరంలో ఎంతమంది ఉంటే అందరి పేర్ల మీద భూమి ఉన్నట్లు అడంగల్, వెబ్‌ల్యాండ్‌లోకి ఎక్కుతున్నదన్నారు. ఈ విషయాన్ని సీసీఎల్‌ఏకి నివేదించామని, ప్రస్తుతానికి పూర్తి వివరాలతో తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే ఆర్‌డీవో ద్వారా జాయింట్ కలెక్టర్ లాగిన్‌కు వస్తుందన్నారు. సవరణను చేసే అధికారం జేసీకి ప్రభుత్వం కల్పించిందన్నారు. ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు.

వర్షాలతో పత్తికి నష్టం

- ముదురు పత్తి వర్షార్పణం
- గులాబిరంగు పురుగుతో రైతుల ఆందోళన
- ఈ-క్రాప్ పరిహారం అందదంటున్న అధికారులు

పిడుగురాళ్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పల్నాడు ప్రాంతంలో వేసవిలో సాగుచేసిన పత్తి పంట గత వారంలో కురిసిన అధిక వర్షాలకు దెబ్బతిన్నాయి. ఈ ఏడాది ఏప్రిల్, మే నెలల్లో బోరు సౌకర్యం ఉన్న ప్రాంతాల్లో రైతులు విస్తారంగా పత్తిని సాగు చేశారు. ఇప్పటికే రెండు తీతల పత్తి తీశారు. అయితే గత వారంలో కురిసిన భారీవర్షాల కారణంగా ముదురు పత్తికి గులాబిరంగు పురుగు వ్యాపించింది. గులాబిరంగు పురుగుతో పంట పూర్తిగా కోల్పోతామని రైతులు ఆందోళన చెందుతున్నారు. పందిటివారిపాలెం, మోర్జంపాడు, జూలకల్లు, గురజాల, దైద, పులిపాడు ప్రాంతాల్లో వర్షాలకు పచ్చదోమ, గులాబిరంగు పురుగు వ్యాపించింది. కొందరు వ్యవసాయ అధికారుల సూచనలతో గులాబిరంగు పురుగుపై పురుగుమందులను పిచికారి చేస్తున్నారు. అయినా గులాబిరంగు పురుగు వ్యాప్తి తగ్గుముఖం పట్టలేదు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన జూన్ మాసం తర్వాత సాగు చేసే పంటలకు ఈ-క్రాప్ నమోదు తర్వాత ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోతే రైతులకు పరిహారం అందే అవకాశం ఉంది. అయితే మేలో సాగు చేసిన పత్తి పంట ఈ-క్రాప్‌లో కూడా నమోదు కాలేదు. దీంతో వర్షాలకు పంట నష్టపోయినా పరిహారం అందే అవకాశం ఉండదని రైతులు ఆవేదన చెందుతున్నారు.


పందిటివారిపాలెం గ్రామ సమీపంలోని పత్తిపంట

వేసవి సాగు వద్దన్నా..

వేసవిలో దుక్కులు దున్ని జూలై తర్వాత పైర్లను సాగు చేయాలి. అయితే కొందరు రైతులు బోర్ల కింద మొండిగా వేసవిలో పత్తి సాగు చేశారు. ఈ కారణంగా గత వారం కురిసిన వర్షాలకు రైతులు నష్టపో యారని, వారికి నిబంధనల ప్రకారం పరిహారం కూడా రాదని వ్యవసా య శాఖ అధికారులు చెబుతున్నారు. వేసవిలో పత్తి సాగు చేస్తే ఆగస్టు లో కురిసే వర్షాలకు పచ్చదోమ వ్యాపించే అవకాశం ఎక్కువగా ఉందని, పంట నష్టం వాటిల్లితుందని అవగాహన కల్పించినా రైతులు పట్టించు కోవడంలేదని చెప్పారు. ఈ కారణంగానే అనేకమంది రైతులు నష్టపోయారన్నారు.

2న క్రోసూరులో జాబ్‌మేళా

స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహణ

క్రోసూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): స్కిల్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో మంగళవారం క్రోసూరులో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి తమ్మాజీరావు ఒక ప్రకటనలో తెలిపారు. క్రోసూరులోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు జాబ్‌మేళా జరుగుతుందన్నారు. పదో తరగతి, ఇంటర్, ఐటీఐ, డిప్లమో, డిగ్రీ, బీటెక్, ఫార్మసీ, పీజీ అర్హత ఉన్న 18 నుంచి 35 ఏళ్ల మధ్య వయస్సు గల నిరుద్యోగ యువతీ యువకులు జాబ్ మేళాకు హాజరు కావచ్చన్నారు. పది కంపెనీలు పాల్గొంటాయని ఎంపికైన వారికి విద్యార్హతను బట్టి రూ.12 వేల నుంచి రూ.35 వేల వరకు జీతాలు చెల్లిస్తారన్నారు. ధ్రువీకరణ పత్రాలతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావొచ్చన్నారు. ఆన్‌లైన్‌లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు 7779858789, 8074393466 నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు.



వెళ్లిరా గణేషా





వినాయక విగ్రహాల నిమజ్జనం శనివారం కోలాహలంగా జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన గణనాథులు అమరావతిలో కృష్ణమ్మ ఒడికి చేరారు. భక్తుల నుంచి నాలుగు రోజులుగా పూజలు అందుకున్న గణపతులను ఊరేగింపుగా తీసుకువచ్చి నిమజ్జనం చేశారు. - అమరావతి

డీఎస్సీలో.. సర్టిఫికేట్లు

- వైకల్యం లేకున్నా ఉన్నట్లు ధ్రువీకరణ
- కానిస్టేబుల్‌గా చేస్తూ బీపీఈడీ కోర్సు చేసినట్లు..
- సర్టిఫికెట్ల పరిశీలనలో వెలుగులోకి వస్తున్న బోగస్ పత్రాలు
- వీటిపై పూర్తిస్థాయిలో పరిశీలనకు విద్యాశాఖ సన్నాహాలు

గుంటూరు(విద్య), ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): వైకల్యం లేకపోయినా దివ్యాంగులమని.. ప్రభుత్వం ఉద్యోగం చేస్తూ బ్యాచిలర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ కోర్సు చేసినట్లు.. సర్టిఫికెట్లు సమర్పించి మెగా డీఎస్సీలో ఉపాధ్యాయ ఉద్యోగం కోసం కొందరు ప్రయత్నించారు. అయితే ఆయా బోగస్ పత్రాలను విద్యాశాఖ అధికారులు గుర్తించి వారి ప్రయత్నాలను అడ్డుకున్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మెగా డీఎస్సీ ద్వారా వివిధ విభాగాల్లో దాదాపు 1600 పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. ఇందులో ఎంపికైన అభ్యర్థులకు ఈ నెల 28, 29 తేదీల్లో గుంటూరులోని ఏసీ కళాశాలలో సర్టిఫికెట్ల పరిశీలన కార్యక్రమాన్ని విద్యాశాఖ నిర్వహించింది. ఈ క్రమంలో కొందరు అభ్యర్థుల బోగస్ బాగోతాలు వెలుగుచూశాయి. బోగస్ ధ్రువీకరణ పత్రాలను పూర్తిస్థాయిలో పరిశీలనకు విద్యాశాఖ సన్నాహాలు చేస్తోంది. వైకల్యం లేకుండా ఉన్నట్లు చూపి ఆ విభాగంలో పోస్టులకు ఎంపికైన అభ్యర్థులపై విచారణ చేయాలని అధికారులు నిర్ణయించినట్లు సమాచారం. ఉమ్మడి జిల్లాలో దాదాపు 50 మందికిపైగా వివిధ విభాగాల్లో వైకల్య విభా గంలో టీచర్ పోస్టులకు ఎంపికయ్యారు. వీరిలో ఎంతమంది బోగస్ సర్టిఫికెట్లు పెట్టారనేది దర్యాప్తులో వెల్లడికానున్నది.


సర్టిఫికెట్ల పరిశీలనకు హాజరైన అభ్యర్థులు (పాతచిత్రం)

అయితే ఉద్యోగం వద్దులే..

ప్రస్తుతం ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఓ స్టేషన్‌లో పోలీసు కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఓ అభ్యర్థి బీపీఈడీ పూర్తి చేసినట్లు డీఎస్సీకి దరఖాస్తు చేసుకున్నాడు. పరీక్ష కూడా రాసి ఉత్తీర్ణత సాధించి బీపీఈడీ విభాగంలో పోస్టు దక్కించుకున్నాడు. అయితే కానిస్టేబుల్ ఉద్యోగం చేస్తూ బీపీఈడీ కోర్సు చేయకూడదు. ఈ క్రమంలో ఉద్యోగం చేస్తూ ఆ కోర్సు ఎలా చేశావని డీఎస్సీ సర్టిఫికెట్ల పరిశీలనలో అధికారులు ప్రశ్నించడంతో అతడు ఖంగుతిన్నాడు. తాను ఉద్యోగంలో చేరడం లేదంటూ విద్యాశాఖకు లేఖ సమర్పించి సర్టిఫికెట్ల పరిశీలన నుంచి అతడు తప్పుకున్నట్లు సమాచారం.

వైద్యుల పరిశీలనలో వెలుగులోకి..

అంగవైకల్యం లేకపోయినా కొందరు సర్టిఫికెట్లు తెచ్చుకున్నట్లు (మిగతా 8వ పేజీలో)

23 బార్లకు లాటరీ

- కలెక్టర్ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో నిర్వహణ
- మిగిలిన 26 బార్లకు త్వరలో రీ నోటిఫికేషన్

నరసరావుపేట లీగల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని మద్యం బార్లకు సంబంధించి లాటరీ ప్రక్రియ పూర్తయింది. శనివారం కలెక్టర్ అరుణ్‌బాబు ఆధ్వర్యంలో లాటరీ తీశారు. బార్ పాలసీ ప్రకారం దరఖాస్తులు వచ్చిన 23 బార్లకు మాత్రమే లాటరీ తీసి వ్యాపారులను ఎంపిక చేశారు. జిల్లాలో ఓపెన్ క్యాటగిరిలో 49 బార్లకు సంబంధించి 73 దరఖాస్తులు వచ్చినట్లు ఈఎస్ మణికంఠ తెలిపారు. ఇందులో నిబంధనల ప్రకారం లాటరీ ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించినట్లు తెలి పారు. గీత కార్మికులకు కేటాయించిన ఐదు బార్లకు 22 దరఖాస్తులు రాగా లాటరీ ద్వారా దరఖాస్తుదారులకు కేటాయించా మన్నారు. మిగిలిన 26 బార్లకు త్వరలో ప్రభుత్వం రీ నోటిఫికేషన్ జారీ చేస్తుందని ఈఎస్ తెలిపారు. కార్యక్రమంలో ఏఈఎస్ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా 49 బార్లను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తే గడువు ముగిసేనాటికి 23తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. ఇందులో గీత కార్మికులకు కేటాయించిన ఐదు బార్లు రాయితీపై ఇచ్చేవి కాబట్టి సహజంగానే వాటికి దర ఖాస్తుదారులు ముందుకు వచ్చారు. 44 రెగ్యులర్ బార్లలో ప్రస్తుతం 18 బార్లు మాత్రమే ఏర్పాటు కానున్నాయి.


లాటరీ తీస్తున్న కలెక్టర్ అరుణ్‌బాబు



ఏఎన్‌యూలో ఐదేళ్ల పబ్లిక్ పాలసీ కోర్సు దరఖాస్తు గడువు పొడిగింపు

పీజీ ప్రవేశాల సంచాలకులు ఆచార్య బ్రహ్మాజీరావు



ఏఎన్‌యూ, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో 2025- 26 విద్యాసంవత్సరానికి ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఎం.ఏ పబ్లిక్ పాలసీ (బి.ఏ, ఎం.ఏ.) కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తు గడువును అపరాధ రుసుం లేకుండా సెప్టెంబరు 6వ తేదీ వరకు పొడిగించి నట్లు పీజీ ప్రవేశాల సంచాలకుడు ఆచార్య బ్రహ్మాజీరావు శనివారం తెలిపారు. రూ. 1000 అపరాధ రుసుముతో సెప్టెంబరు 9వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన చెప్పారు. దరఖాస్తు చేసిన అభ్యర్థులకు ప్రవేశ పరీక్ష అదే నెల 10వ తేదీన జరుగుతుందని ఆయన తెలిపారు. తక్షశిల ఐఏఎస్ అకాడమీ సమన్వయంతో నిర్వహిస్తోన్న ఈ కోర్సును ఇంటర్మీడియట్ అనంతరం సివిల్ సర్వీసెస్ (యుపీఎస్‌సి)తో పాటు ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. మరింత సమాచారం కోసం విద్యార్థులు 9030088685, 0863-2346138, 2346171 నంబర్లకుగానీ, ఏఎన్‌యూ వెబ్‌సైట్‌తో పాటు విశ్వవిద్యాలయంలోని తమ కార్యాలయంలో సంప్రదించాలని బ్రహ్మాజీరావు పేర్కొన్నారు.

కృష్ణానదిలో మునిగి వ్యక్తి మృతి

అమరావతి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): కృష్ణానదిలో మునిగి ఓ వ్యక్తి మృతి చెందాడు. అమరావతికి చెందిన షేక్ సుభాని (37) తన భార్యకు టైఫాయిడ్ జ్వరం రావడంతో నెమలికల్లుకు తీసుకొచ్చి ప్రభుత్వాసుపత్రిలో చూపించాడు. అనంతరం ఆసుపత్రికి సమీపంలోని పుష్కర స్నానఘాట్ వద్దకు స్నానం చేసేందుకు వెళ్లాడు. అక్కడ ఉన్న పోలీసు సిబ్బంది నదిలోకి దిగవద్దని హెచ్చరించగా దిగువన ఉన్న స్మశాన ఘాట్ వద్దకు వెళ్లి నదిలో దిగి ఈత కొడుతూ గల్లంతయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని వెలికితీశారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, మృతుడికి ఇద్దరు పిల్లలున్నారు.

పత్రికా ప్రకటన

డైరెక్టర్, విభిన్న ప్రతిభావంతులు, సీనియర్ పౌరుల సంక్షేమం, విజయవాడ మరియు డైరెక్టర్, సెకండరీ హెల్త్, ఆంధ్రప్రదేశ్, తాడేపల్లి వారి ఉత్తర్వుల ప్రకారము ఒప్పంద సేవల పద్ధతిన సెకండరీ హెల్త్, వైద్యశాలలు బాపట్ల, నరసరావుపేట (Drug De-Addiction) నందు పోస్టులు భర్తీ చేయుటకు గాను అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు జిల్లా వైద్యశాలల సమన్వయాధికారి, గుంటూరు వారు ది.03.09.2025 to 16.09.2025 వరకు ఆహ్వానించడమైనది. మరిన్ని వివరాలు http://guntur.ap.gov.in నందు పొందుపరచడమైనది.

సం/- జిల్లా వైద్యశాలల సమన్వయాధికారి,
సెకండరీ హెల్త్, గుంటూరు జిల్లా.

సాగర్ ప్రాజెక్టు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా నీరు విడుదల



విజయపురిసౌత్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): నాగార్జున సాగర్ జలాశయానికి శ్రీశైలం నుంచి వరద ప్రవాహం కొనసాగుతుండడంతో శనివారం ప్రాజెక్టు అధికారులు 26 క్రస్ట్‌గేట్ల ద్వారా దిగువకు నీటిని విడుదల చేశారు. ప్రస్తుతం సాగర్ జలాశయ నీటిమట్టం 586.70 అడుగులుగా ఉందని, ఇది 303.94 టీఎంసీలకు సమానమని వారు చెప్పారు. కుడి కాలువ ద్వారా 8,529 క్యూసెక్కులు, ఎడమ కాలువ ద్వారా 4,881 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తుండగా, ప్రధాన జల విద్యుత్ కేంద్రం ద్వారా 33,617 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. 26 క్రస్ట్‌గేట్లను 5 అడుగుల మేర ఎత్తి 2,01,604 క్యూసెక్కులు, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800, ఎల్ఎల్‌సీ ద్వారా 300 క్యూసెక్కులు మొత్తంగా 2,50,731 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు అధికారులు చెప్పారు. శ్రీశైలం నుంచి 2,50,731 క్యూసెక్కుల నీరు సాగర్ ప్రాజెక్టుకు వచ్చి చేరుతోంది.

పులిచింతల ప్రాజెక్టులో 39.21 టీఎంసీల నీటి నిల్వ

అచ్చంపేట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పులిచింతల ప్రాజెక్టులో శనివారం 39.21 టీఎంసీల మేర నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి మరో 2,34,321 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు వచ్చి చేరుతోందని ఆయన చెప్పారు. ప్రాజెక్టు వద్ద పవర్ జనరేషన్ ద్వారా 16,600 క్యూసెక్కులు, లీకుల ద్వారా 400 క్యూసెక్కులు, ఆరు గేట్ల ద్వారా 1,96,650 క్యూసెక్కులు, మొత్తంగా 2,13,650 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు ఏఈ రాజు తెలిపారు.

పులిచింతలకు 2,31,899 క్యూసెక్కులు విడుదల



16 గేట్ల స్పిల్‌వే ద్వారా విడుదలవుతున్న నీరు

రెంటచింతల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): సత్రశాలలోని కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్‌పాండ్ నుంచి పులిచింతలకు 2,31,899 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేసినట్లు ఎస్ఈ కె.వెంకటరమణ, ఈఈ సుబ్రహ్మణ్యం చెప్పారు. టెయిల్‌పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు చెందిన 20 రేడియల్ క్రస్ట్ గేట్లకు గాను 15 గేట్లను 3 మీటర్లు, 1 గేట్‌ను 1 మీటర్ మేర ఎత్తి నీటిని విడుదల చేసినట్లు తెలిపారు. ఎగువన ఉన్న సాగర్ నుంచి 2,35,117 క్యూసెక్కుల నీరు రిజర్వాయర్‌కు వస్తోందని చెప్పారు. రిజర్వాయర్‌లో 74.57 మీటర్ల మేర నీరుందని ఇది 6.4550 టీఎంసీలకు సమానమని తెలిపారు. ప్రస్తుతం విద్యుదుత్పత్తి జరగడం లేదని వారు చెప్పారు.

ఓవరాల్ ఛాంపియన్ భోపాల్ నవోదయ

● ముగిసిన జాతీయ యోగా పోటీలు



ఓవరాల్ ఛాంపియన్ షిప్ సాధించిన భోపాల్ రీజియన్ విద్యార్థులు

చిలకలూరిపేట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మద్దిరాల జవహర్ నవోదయ విద్యాలయంలో మూడు రోజుల పాటు జరిగిన నవోదయ విద్యాలయాల జాతీయ యోగా పోటీలు శనివారం ముగిశాయి. దేశంలోని 8 నవోదయ రీజియన్ల నుంచి 336 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొన్నారు. ఈ పోటీలలో భోపాల్ నవోదయ విద్యార్థులు ప్రథమ స్థానంతో పాటు ఓవరాల్ ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకున్నారు. హైదరాబాద్ రీజియన్ విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు. జైపూర్ రీజియన్ విద్యార్థిని సోహన్ సుమన్ ఉత్తమ యోగిగా, భోపాల్ రీజియన్ విద్యార్థిని సమిష్టాదాస్ ఉత్తమ యోగినిగా నిలిచారు. ముగింపు సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన నవోదయ విద్యాలయ పూర్వ విద్యార్థి, తమిళనాడు ప్రభుత్వ సెక్రటరీ (ఐఏఎస్) రాఘవరావు మాట్లాడుతూ, విద్యార్థులకు లక్ష్యం బలంగా ఉండాలని, దాన్ని సాకారం చేసుకునేందుకు నిరంతరం శ్రమించాలని అన్నారు. జాతీయ సమైక్యతకు నవోదయ విద్యాలయాలు గొప్ప సాధనాలని చెప్పారు. తాను ఐఏఎస్ ఇంటర్వ్యూకి వెళ్లినప్పుడు ఉత్తర భారత విద్యార్థి ఒకరు "మా తెలుగు తల్లికి మల్లెపూదండ గీతం రాసుకుని" పాడుతూ ఉండడం చూశానని ఈ సందర్భంగా రాఘవరావు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథులుగా జవహర్ నవోదయ హైదరాబాదు రీజియన్ సహాయ కమిషనర్ డి. చక్రపాణి, విశ్రాంత సహాయ కమిషనర్ ప్రభాకర రెడ్డి, పూర్వ విద్యార్థి డాక్టర్ రాజశేఖర్, విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మీ నారాయణ, సాంబయ్య పాల్గొన్నారు. కాగా, ప్రిన్సిపాల్ నల్లూరి నరసింహారావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది.

రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలు ప్రారంభం



పోటీలు ప్రారంభించి క్యారమ్స్ ఆడుతున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగస్టు30(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో స్పోర్ట్స్ సిటీ నిర్మించాలన్న ఆలోచనలో సీఎం చంద్రబాబునాయుడు ఉన్నారని స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. స్థానిక సీఆర్ క్లబ్‌లో రెండు రోజుల రాష్ట్ర రెండవ ర్యాంకింగ్ క్యారమ్ టోర్నమెంట్‌ను శనివారం ఆయన ప్రారంభించారు. 26 జిల్లాల నుంచి వచ్చిన 170 మంది క్రీడాకారులను ఆయన అభినందించారు. క్యారమ్స్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. మాల్దీవుల్లో 7వ క్యారమ్ ప్రపంచ కప్ స్విస్ లీగ్ ఈవెంట్‌కు ఎంపికైన సీహెచ్ జనార్దన్‌రెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ప్రత్తిపాటి విజ్ఞప్తి మేరకు సీఆర్ క్లబ్ యాజమాన్యం జనార్దన్‌రెడ్డికి రూ. లక్ష ఆర్థిక సాయాన్ని ప్రకటించారు. క్లబ్ ఉపాధ్యక్షుడు చెరుకూరి కాంతయ్య, కోశాధికారి మక్కెన నరసింహారావు, మార్కెట్ యార్డు ఛైర్మన్ షేక్ కరిముల్లా, ఆంధ్ర రాష్ట్ర క్యారమ్ సంఘ ప్రధాన కార్యదర్శి ఎస్కే అబ్దుల్ జలీల్, జిల్లా క్యారమ్ సంఘం అధ్యక్షుడు చల్లగుంట్ల అజయ్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్‌వీ రమణమూర్తి, టోర్నమెంట్ అబ్జర్వర్ గద్దె వేణు, చీఫ్ రిఫరీ డాక్టర్ సాజిదా పాల్గొన్నారు. విజేతలకు ట్రోఫీలతో పాటు రూ.30 వేల నగదు బహుమతులు ప్రదానం చేస్తామని నిర్వాహకులు ప్రకటించారు.

అసైన్డ్ భూముల అర్జీలను జాగ్రత్తగా పరిష్కరించాలి

● సీఆర్‌డీఏ కమిషనర్ కన్నబాబు



సీఆర్‌డీఏ అధికారులతో సమావేశమైన కమిషనర్ కన్నబాబు

గుంటూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర రాజధాని అమరావతిలో భూసమీకరణ పథకం కింద రైతులిచ్చిన అసైన్డ్ భూముల అర్జీలను జాగ్రత్తగా పరిష్కరించాలని ఏపీసీఆర్‌డీఏ కమిషనర్ కె. కన్నబాబు అధికారులను ఆదేశించారు. శనివారం గుంటూరు కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్ ఏ. భార్గవ తేజతో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కన్నబాబు మాట్లాడుతూ, అసైన్డ్ భూముల పూర్వపరాలన్నింటినీ రికార్డులపరంగా పరిశీలన చేసి ప్రొసీడింగ్స్ జారీకి చర్యలు చేపట్టాలన్నారు. ఇతర పెండింగ్ అంశాలపై కూడా ఈ సందర్భంగా కమిషనర్ కన్నబాబు అధికారులతో చర్చించి సూచనలు జారీ చేశారు. ఈ సమావేశంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, గుంటూరు ఆర్డీవో కె. శ్రీనివాసరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

రెండు పళ్ల విభాగంలో ప్రత్తిపాడు ఎడ్ల సత్తా

● హోరాహోరీగా కొనసాగుతున్న బండలాగుడు పోటీలు




రెండు పళ్ల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచిన ఎద్దులు

ప్రత్తిపాడు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): నందమూరి తారక రామారావు మెమోరియల్ జాతీయ స్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు ప్రత్తిపాడులో హోరాహోరీగా జరుగుతున్నాయి. రెండో రోజు రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన ఎద్దులు ఈ పోటీలలో పాల్గొన్నాయి. ఇందులో ప్రత్తిపాడుకు చెందిన పమిడి అంజియ్య చౌదరికి చెందిన ఒక ఎద్దు, ఇక్కుర్తి రావిపాడుకు చెందిన మనోజ్ చౌదరి ఎద్దుల జత 3,540.6 అడుగుల దూరం బండను లాగి ప్రథమ స్థానంలో నిలిచింది. కడప జిల్లా పెదముడియం మండలం పాలూరు గ్రామానికి చెందిన వెంకట హేమలతారెడ్డి ఎద్దుల జత 3,356 అడుగుల దూరం బండను లాగి ద్వితీయ స్థానంలో నిలవగా, బాపట్ల జిల్లా కొల్లూరు మండలం అనంతవరం గ్రామానికి చెందిన లీలా సాయి మనోహర్ ఎద్దుల జత 3,192.8 అడుగుల దూరం లాగి మూడవ స్థానంలో నిలిచింది. పల్నాడు జిల్లా అమరావతి మండలం జిడుగు గ్రామానికి చెందిన భూపన శ్రీనివాసరావు, బెల్లంకొండ మండలం మాచాయపాలెం గ్రామానికి చెందిన గౌరు కార్తికేయ ఎద్దుల జతలు 3,106 అడుగుల దూరం బండను లాగి ఐదో స్థానంలో నిలిచాయి. గెలిచిన ఎద్దుల యజమానులకు కమిటీ సభ్యులు నగదు బహుమతులను అందజేశారు.

నాలుగు పళ్ల విభాగంలో సత్యసాయి జిల్లా ముందంజ

నాలుగు పళ్ల విభాగంలో సత్యసాయి జిల్లా చెన్నకొత్తపల్లి మండలం, పుల్లేటికొత్తపల్లికి చెందిన బచ్చల భాస్కరరెడ్డి ఎద్దుల జత ప్రథమ స్థానంలో నిలవగా, ప్రకాశం జిల్లా కురిచేడు మండలం, పొట్లపాడు గ్రామానికి చెందిన మేడిగం హర్షవర్ధన్ ఎద్దుల జత ద్వితీయ స్థానంలో, ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం బసన్నపల్లి గ్రామానికి చెందిన వెనిగండ్ల శ్రీనివాసరావు ఎద్దుల జత మూడవ స్థానంలో నిలిచాయి. మొత్తం 14 జతలు ఈ పోటీలలో పాల్గొన్నాయి.



ఉద్యోగావకాశాలు

➾ తెనాలి చెంచుపేట శ్రీ వెంకటేశ్వర hp గ్యాస్ ఏజెన్సీ నందు ఆఫీసులో పని చేయుటకు కంప్యూటర్ నాలెడ్జి కలిగిన లేడీస్ / జెంట్స్ కావలెను. సెల్ : 7032908705
AJG-239686

➾ HDFC లైఫ్ కంపెనీ కొరకు పనిచేయుటకు అడ్వైజర్స్ కావలెను కమీషన్ + ఇన్‌సెంటివ్స్ + గిఫ్ట్స్ + టూర్స్ & Promotions, Age no bar, సంప్రదించండి : 9985666606.
AJG-248860

➾ కోటక్ లైఫ్ లో పార్ట్ టైమ్, ఫుల్ టైమ్ జాబ్ చేయండి ఆర్థికంగా, కార్పొరేట్ ఉద్యోగిలా ఎదగండి, రిటైర్ ఉద్యోగులు, గృహిణిలు, మహిళలు, అ: 10th, ఇంటర్, డిగ్రీ. ఫోన్ : 70134 81406
AAA-10110

➾ Post (1) Office Manager, Post (2) Dealer / Adviser Post, (3) Office Assistant Qualification any degree and computer knowledge must NUVAMA WEALTH and INVESTMENT LTD. (Franchise). Female only Interview date 01/09/2025 (Before 2 pm) Location : Flat no: 303, white field Residency, 3rd floor, NRI Hospital Back side, Mangalagiri. Contact: 9347713547.
AJG-248862

➾ గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు ACADEMIC PRINCIPAL గా పనిచేయుటకు వివాహితులైన లోకల్ పురుషులు కావలెను. జీతము : 25,000/- నుండి 30,000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు : డిగ్రీ నుండి పి.జి. వరకు, వయస్సు : 30 నుండి 45 సంవత్సరాలు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 9154152896
PA-6158

మ్యారేజ్ లింక్స్

➾ వడ్డెర, వడ్డీలు కులములో మొదటి వివాహం, రెండవ వివాహం వధూవరులకు పరిచయ వేదిక, సెప్టెంబర్ 21వ తేదీ ఆదివారం విజయవాడలో ఉదయం 8:30 నుండి మధ్యాహ్నం 2.30 వరకు, సంప్ర॥ 8712889055
AJO-211496

సర్వీసెస్

➾ Ai based Cyber Forensics Cyber Experts Evidence 65B cyberprivilege.com 8977308555
AJH-2918

డెంటల్

➾ బృందావన్ డెంటల్ కేర్ లక్ష్మీపురం నుండి రాజేంద్రనగర్ 1వ లైన్, గొట్టిపాటి కళ్యాణ మండపం ఎదురుగా శ్రీ కృష్ణ రెసిడెన్సీ #103 కు మార్చబడినది. కావున గమనించగలరు. సెల్ : 9985113333.
AJG-248829

అమ్మకము

➾ కోటి గ్రానైట్స్ - క్లియరెన్స్ సేల్ ! బల్క్ స్టాక్ క్లియరెన్స్ కారణంగా గ్రానైట్ స్లాబులపై ప్రత్యేక రాయితీలు ! సాయిబాబా రోడ్, కొరిటిపాడు, గుంటూరు. సంప్ర॥ 94402 49796
AJG-239634

రియల్ ఎస్టేట్

➾ గుంటూరు జిల్లా, తుళ్ళూరు మండలం, మందడం గ్రామంలో CRDA అప్రూవల్‌తో ప్లాట్ (నివాసం) ప్లాట్ నెం. 4, కాలనీ 615, బ్లాక్ నెం. 4278,ఉపవర్గం D, 1440 గజాలు అమ్మకమునకు కలదు. సంప్ర॥ 96766 95318
AJG-248634

తెనాలిలో అతి తక్కువ ధరకే CRDA ప్లాట్లు

తెనాలి 10KM పరిధిలో మరియు పరిసర ప్రాంతాలలో ఎక్కడ లేని విధంగా తక్కువ ధరకే CRDA వారి అప్రూవల్ పొందిన ఫ్లాట్లు కలవు. (13 వెంచర్లు దిగ్విజయంగా పూర్తి చేసిన ఆంజనేయ హౌసింగ్ ఎస్టేట్ (ప్రై॥లి॥) వారి మారుతి డెల్టా సిటీ వెంచర్ నందు 150, 167, 200, 250 చ॥గ॥లో లభ్యం.

సంప్రదించండి : 99859 65201 9032 33 1199

➾ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైనా ప్లాట్లు అ/కొ సంప్ర॥ జనచైతన్య ప్లాట్లు మా ప్రత్యేకత. Ph: 73823 96677.
SAAA-940

వ్యవసాయ భూమి అమ్మకం

➾ బాపట్ల జిల్లా మేదరమెట్ల దగ్గర, దైవాల రావూరు గ్రామంలో 7 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మకానికి కలదు. సంప్ర: 9032582481 / 9908862323
AJH-16076

PLOT FOR SALE

➾ రాజధాని ప్రాంతంలో అతి తక్కువ ధరకే అన్ని వసతులతో ప్లాట్లు కలవు. లోన్ సౌకర్యం కలదు. అతి తక్కువ ప్లాట్లు మాత్రమే కలవు. మార్కెటింగ్ కొరకు స్త్రీ / పురుషులు కావలెను. సంప్ర॥ 6302961665
AAA-10287

ఇల్లు అమ్మకము

➾ గుంటూరు, ఆర్టీసీ బస్‌స్టాండ్, BR స్టేడియం, పొన్నూరు రోడ్డుకు అతి దగ్గరలో అలీనగర్ మెయిన్ బజార్ నందు 73 గజాల తూర్పు పేస్, B. ఫారం శ్లాబు ఇల్లు అమ్మబడును. సంప్ర॥ 93946 65454, 7013971231.
AJG-248861

FLAT FOR SALE

➾ ఇండిపెండెంట్ ఫుల్ ఫినిష్డ్ అపార్ట్‌మెంట్స్ & ట్రిబుల్ ఎక్స్ విల్లాస్ (G+2) & CRDA అప్రూవ్డ్ ఓపెన్ ప్లాట్స్ కలవు. మరియు 100 గజాల శ్రీ గంధం మొక్కల ప్లాటు 5.5 లక్షలకే, రేట్లు, పైన చెప్పబడిన వాటిని గురించి సంప్ర॥ 83411 83101.
NAM-123

అద్దెకు

➾ గుంటూరు చుట్టుగుంట సెంటర్ నందు ICICI బ్యాంక్ పైన 1st & 2nd అంతస్తులు (1250+1250= 2500 Sft) అద్దెకు కలవు. లిఫ్ట్ సౌకర్యం కలదు. సంప్ర॥ 8778561889.
SAAA-942

కమర్షియల్

➾ గుంటూరు : 4/7 బ్రాడీపేట "స్వరాజ్ ప్లాజా" బిల్డింగ్ నందు 1వ ఫ్లోర్‌లో 1285 Sft. స్పేస్ కమర్షియల్ పర్పస్‌కు అద్దెకు ఇవ్వబడును. సెల్లార్ పార్కింగ్ & మున్సిపల్ వాటర్ కలదు. Ph: 9177970111.
AJG-248838

➾ నూతన భవనము 3 అంతస్థులు, ప్రతి అంతస్థు 4400 చ.అ.లు. బ్యాంకులు, కార్యాలయాలకు అనువైనది. 100 అడుగుల రోడ్డు కామినేని హాస్పటల్ సమీపంలో కానూరు - విజయవాడ సంప్రదించండి. 63018 05709
AJB-236009

బోర్ వెల్స్

➾ విజయ బోర్ వెల్స్ : 4-1/2, 6-1/2; 7" & 8" అంగుళం బోర్లు & క్లీనింగ్ సరసమైన ధరలకు వేయబడును. గుంటూరు. సంప్ర॥ 98662 22717, 98481 83887.
AAA-10272

బిల్డింగ్ డిమాలిష్

➾ పాత బిల్డింగ్స్, పెంకుటిళ్ళు, రేకుల షెడ్లు, పగల కొట్టబడును మరియు పాత కలప, ఐరన్ రేకులు, సిమెంట్ రేకులు కొనబడును. ఫోన్ : 98494 81424, 80746 77449.
AJG-248842

పాత బిల్డింగ్ పగులకొట్టబడును

➾ పాత పెంకుటిల్లు, పాత రేకుల షెడ్లు, పాత కలప కొనబడును. పాత దర్వాజాలు, పాత కిటికీలు కొనబడును. పాత సిమెంట్ రేకులు, ఐరన్ రేకులు కొనబడును. గుంటూరు. సంప్ర॥98850 16500, 95051 21245
AJG-151256

పోయినవి

➾ I, YARRAMSETTI HARI PRASAD S/o. YARRAMSETTI SRINIVASA RAO, residing at D.No.3-38, Allam Bazar, Gorantla, Guntur, A.P., India. I have Passport with No: Z5956078, Date of Issue: 02-11-2020, Expiry on 01-11-2030 at VIJAYAWADA. The said passport was lost while I was travelling at Gorantla, Guntur, for Xerox Copies. In spite of my best efforts unable to trace it and it is lost beyond recovery.
AJG-248859

ఆయుర్వేదం

➾ 100% నాచురల్ ఆయుర్వేద మూలికలతో తయారు చేయబడిన జుట్టు పెరుగుదల ఆయిల్, చర్మం తెల్లదనం, మంగు, నల్ల మచ్చలు, మొటిమలు, బొల్లి మొదలగు అన్ని సమస్యలకు మా వద్ద మందు లభించును అతి తక్కువ ధరలకి. ఫోన్ : 9000983956.
AJG-248967

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడీవిటి

సదా మీ సేవలో



అచిరకాలంలోనే అశేష ప్రజాదరణ చూరగొన్న ఆంధ్రజ్యోతి కి చందాదారులుగా చేరాలనుకుంటున్నారా!

గుంటూరు 1 టౌన్	97036 18725
గుంటూరు 2 టౌన్	99854 01056
తెనాలి	99854 11202
నరసరావుపేట	99854 11206
బాపట్ల	99663 35084
పిడుగురాళ్ళ	93909 05725
మంగళగిరి	93986 73618
అమరావతి	95027 86195
పొన్నూరు	97042 99094
రేపల్లె	99854 12254
చిలకలూరిపేట	91103 23914
వినుకొండ	99662 50266
మాచర్ల	88861 19952
సత్తెనపల్లి	97048 67908
ప్రత్తిపాడు	63004 34285

సర్క్యులేషన్ మేనేజర్ : 99854 11214

ఈ ఫోన్ నెంబర్లకు ఫోన్ చేసి చెపితే చాలు మా సిబ్బంది తక్షణం మీకు పత్రిక అందే ఏర్పాటు చేస్తారు. అంతేకాదు. పత్రిక పంపిణీలో మీరు ఏమైనా అసౌకర్యం ఎదుర్కొంటున్న యెడల నిస్సంకోచంగా ఫోన్ చేసి చెప్పవచ్చు. మా సిబ్బంది సదా మీ సేవకు సిద్ధంగా ఉంటారు

ఇట్లు : బ్రాంచ్ మేనేజర్

సెకండరీ వైద్యశాలల్లో.. ఖాళీల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

గుంటూరు మెడికల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): బాపట్ల, నరసరావుపేటలోని సెకండరీ ఆరోగ్య వైద్యశాలల్లో గల డ్రగ్ డీ ఎడిక్షన్ సెంటర్లలో ఒప్పంద సేవల పద్ధతిలో పనిచేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సెకండరీ హెల్త్ జిల్లా వైద్యశాలల సమన్వయాధికారి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను సెప్టెంబర్ మూడో తేదీ నుంచి 16వ తేదీ లోపు పంపాలని చెప్పారు. పూర్తి వివరాల కోసం ప్రభుత్వ ఆరోగ్య వెబ్‌సైట్‌ను అభ్యర్థులు సందర్శించాలని ఆయన సూచించారు.

కాల్వలో ఈతకు వెళ్లి బాలుడి మృతి

దుగ్గిరాల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): దుగ్గిరాల మండలం రేవేంద్రపాడు గ్రామంలో ఈత కొట్టేందుకు వెళ్లి ఓ బాలుడు మృతి చెందాడు. రేవేంద్రపాడు కు చెందిన షేక్ ఇమ్రాన్ (13) స్థానిక జడ్పీ హైస్కూల్‌లో ఎనిమిదో తరగతి చదువుతున్నాడు. శనివారం తోటి విద్యార్థులతో కలిసి ఈత కొట్టేందుకు బకింగ్‌హామ్ కాల్వకు వెళ్లాడు. కాల్వలో దిగిన ఇమ్రాన్‌కు ఈత రాకపోవడంతో మునిగి మృతి చెందాడు. గ్రామస్థులు సుమారు అరగంటపాటు గాలించి ఇమ్రాన్ మృతదేహాన్ని కనుగొని తల్లిదండ్రులకు అప్పగించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తెనాలి ప్రభుత్వవైద్యశాలకు తరలించారు.

వివాహిత ఆత్మహత్య

మాచర్ల రూరల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): అనారోగ్య కారణాలతో ఉరివేసుకొని ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. మాచర్ల మండలంలోని జమ్మలమడకలో శుక్రవారం ఈ ఘటన జరిగింది. జమ్మలమడక గ్రామానికి చెందిన కూరాకుల నాసరమ్మ (54) కొంతకాలంలో అనారోగ్యంతో బాధపడుతోంది. శుక్రవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు చీరతో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం అందుకున్న మాచర్ల రూరల్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మాచర్ల పభుత్వాసుపత్రికి తరలించారు. కుమారుడు రామాంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుదాఘాతంతో బీహార్ కార్మికుడు మృతి

తెనాలి క్రైం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): విద్యుదాఘాతంతో ఖాజీపేటలో బీహార్‌కు చెందిన ఓ కార్మికుడు శనివారం మృతి చెందాడు. బిహార్‌కు చెందిన ఓంప్రకాష్ (41) కుటుంబం గత నాలుగు సంవత్సరాలుగా ఖాజీపేటలోని ఓ ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్‌లో పని చేస్తోంది. శనివారం మిషనరీ వద్ద పని చేస్తున్న సమయంలో ఓంప్రకాశ్ విద్యుత్ షాక్ తగిలి కింద పడిపోయాడు. గుర్తించిన తోటి కార్మికులు వెంటనే అతణ్ని తెనాలిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను మృతి చెందాడని డాక్టర్లు వెల్లడించారు. ఫ్యాక్టరీ వాచ్‌మెన్ చంద్ర ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు వారు పేర్కొన్నారు.

పుష్కలంగా ఎరువులు

(5వ పేజీ తరువాయి)

పాటు సంబంధిత యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంది. జిల్లాలో పంటల సాగు సాధారణ విస్తీర్ణం 3,85,927 ఎకరాలు కాగా ఇప్పటి వరకు 1,95,289 ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. వర్షాలు కురుస్తుండటంతో ఎరువుల వినియోగం పెరిగింది. విస్తృతంగా సాగవుతోన్న వరికి ఎరువుల వినియోగం అధికంగా ఉంది.

కారంపూడి ఏవోకు నోటీసు..

కారంపూడిలోని నీరజలక్ష్మి వెంకట సత్యనారాయణ ఎరువుల షాపు నుంచి తెలంగాణకు యూరియా తరలిస్తున్నట్లు వ్యవసాయశాఖ అధికారులు నిర్ధారించారు. ఈ మేరకు షాపు లైసెన్సు రద్దుకు చర్యలు చేపట్టారు. ఇప్పటికే దాచేపల్లి చెక్‌పోస్టు వద్ద 165 బస్తాల యూరియా నిల్వలను స్వాధీనం చేసుకుని వాహనాల డ్రైవర్లను అరెస్టు చేసిన విషయం తెలిసిందే. స్వాధీనం చేసుకున్న యూరి యాను రైతులకు విక్రయించేందుకు చర్యలు చేపట్టారు. ఎరువు ల విక్రయాలపై పర్యవేక్షణ లోపంగా గుర్తించి కారంపూడి ఏవో సత్యనారాయణకు షోకాజ్ నోటీసు జారీ చేసినట్లు జేడీ తెలిపారు.

సుద్ధపల్లిలో ఇరు వర్గాల ఘర్షణ

● వినాయక నిమజ్జనం సందర్భంగా తలెత్తిన వివాదం

● పోలీసులతోపాటు పలువురికి గాయాలు

పొన్నూరుటౌన్ (చేబ్రోలు), ఆగస్టు30 (ఆంధ్రజ్యోతి): చేబ్రోలు మండలం సుద్ధపల్లిలో వినాయక నిమజ్జనం సందర్భంగా రెండు సామాజిక వర్గాల మధ్య తలెత్తిన వివాదం తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. సుద్ధపల్లి గ్రామంలో వినాయక చవితి సందర్భంగా రెండు సామాజిక వర్గాలు వారు వినాయక మండపాలను ఏర్పాటు చేసుకున్నారు. శుక్రవారం రాత్రి ఈ రెండు సామాజిక వర్గాల వారు నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన డీజే ప్రదర్శనలో తమను కించపరిచేలా పాటలు వేశారని రెండో వర్గం వారు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఇరు వర్గాల మధ్య వివాదం తలెత్తింది. ఇది పెద్దదై ఇరు వర్గాల వారు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్నారు. సమాచారం అందుకున్న తెనాలి డీఎస్పీ జనార్ధన్ రావు పోలీసులతో హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకొని ఇరువర్గాలకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. అయినా ఇరు వర్గాలు వారు వినకుండా ఒకరిపై ఒకరు దాడులకు పాల్పడ్డారు. ఈ దాడిలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. ఓ వర్గం వారు క్యాట్‌బాల్‌తో గోలీలు విసరడంతో అవి తగిలి ఘర్షణను ఆపుతున్న పోలీసులకూ స్వల్ప గాయాలయ్యాయి. రిజర్వుడు పోలీస్ బలగాలు పెద్ద సంఖ్యలో గ్రామానికి చేరుకోవడంతో ఇరువర్గాలు నిరసనలు విరమించి వెళ్లిపోయాయి. పోలీసులు గ్రామంలో పికెట్ ఏర్పాటు చేశారు. ఇరువర్గాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చేబ్రోలు పోలీసులు తెలిపారు.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

● విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.60 ● నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్ (కిలో)	111, 119, 130
చికెన్ విత్ స్కిన్(కిలో)	210.00
చికెన్ స్కిన్ లెస్(కిలో)	220.00

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

కారంపూడి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని చింతపల్లి గ్రామానికి చెందిన ముచ్చు నాగేశ్వరరావు, నరమాలపాడు గ్రామానికి చెందిన మద్దిరెడ్డి నాగిరెడ్డిలకు సీఎం సహాయనిధి చెక్కులను శనివారం టీడీపీ మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్‌యాదవ్ అందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల మాజీ అధ్యక్షుడు ఉన్నం లక్ష్మీనారాయణ, మునుగోటి సత్యం పాల్గొన్నారు.

సంక్షిప్తం...

● అమరావతి: రక్తదానంతో ప్రాణదానం చేసినట్లేనని తహసీల్దార్ డానియేలు అన్నారు. శనివారం స్థానిక శ్రీరామ కృష్ణ హిందూ హైస్కూల్లో పల్నాడు జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని ఎస్‌ఐ అమీర్‌తో కలసి తహసీల్దార్ ప్రారంభించారు. 27మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఆర్‌ఐ శిరోమణి పాల్గొన్నారు..

● రెంటచింతల: మండలంలో దివ్యాంగులందరికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు యథాతథంగా అందచేయనున్నట్లు అధికారులు తెలిపారు. పింఛన్ నిలుపుదల చేస్తూ ఇచ్చిన నోటీసులను ప్రభుత్వ నిర్ణయం మేరకు అధికారులు ఉపసంహరించుకున్నారు. వీరికి సెప్టెంబర్ పింఛన్ పంపిణీ చేయనున్నారు.

● మండలంలోని తుమ్మకోట, గోలి గ్రామాలకు శనివారం 40 టన్నుల యూరియా సరఫరా చేసినట్లు ఏవో లక్ష్మారెడ్డి చెప్పారు. అన్నదాతలు ఆధార్‌కార్డు లేదా పాసుబుక్‌తో ఆయా రైతు సేవాకేంద్రాల వద్ద యూరియా తీసుకోవాలని కోరారు.

● సత్తెనపల్లి: జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ హ్యాండ్స్ ఆఫ్ కంపాషన్ సంస్థ ఆధ్వర్యంలో శనివారం చైతన్య పాఠశాలలో విద్యార్థులకు హెచ్‌ఐవీ, మత్తుపదార్థాల వినియోగ విరమణపై సదస్సును నిర్వహించారు. సదస్సులో ఏరియా వైద్యశాల ఐసీటీసీ సెంటర్ కౌన్సిలర్ రఘునాథ్, ప్రిన్సిపాల్ మస్తాన్‌వలి అవగాహన కల్పించారు.

● మాచర్ల రూరల్: సెలవు రోజైన ఆదివారం కూడా విద్యుత్ శాఖ కార్యాలయంలో బిల్లులు చెల్లించేందుకు ఈఆర్‌వో కౌంటర్ తెరిచి ఉంటుందని పట్టణ ఏఈ కోటేశ్వరరావు తెలిపారు.

● గురజాలటౌన్: పీఎం మాతృవందన యోజనపై అంగన్‌వాడీ కార్యకర్తలకు స్థానిక ఆర్డీవో కార్యాలయంలో శిక్షణనిచ్చారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

● దాచేపల్లి: జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా మండలంలోని కేసానుపల్లి కేజీబీవీలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ సొసైటీ అధికారి డాక్టర్ భువనేశ్వరి, డాక్టర్ సాహినీ సుల్తానా, నెల్లూరి రామకోటయ్య, ఆరోగ్య విస్తరణ అధికారి పట్టాభి, ప్రిన్సిపాల్ తోట అరుణ తదితరులు పాల్గొన్నారు.

● పిడుగురాళ్ల: మండలంలోని గుత్తికొండ టీడీపీ కమిటీ అధ్యక్షుడిగా బండ్ల సాంబయ్యను గ్రామస్థులు, పార్టీ శ్రేణులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సాంబయ్యను ఎమ్మెల్యే యరపతినేని సత్కరించారు. బి.శేఖరయ్య తదితరులు పాల్గొన్నారు.

● రాజుపాలెం: నెమలిపురి గ్రామానికి చెందిన వర్ల ప్రసాదరావు మృతిచెందారు. ఎమ్మెల్యే కన్నా శనివారం నెమలిపురి వచ్చి మృతదేహానికి నివాళులర్పించారు. టీడీపీ మండల అధ్యక్షుడు అంచుల నరసింహారావు, గుత్తా వెంకట్రావు, కుందూరు పేతురు, గడేషు వెంకట్రావు పాల్గొన్నారు.

● నకరికల్లు: పాఠశాలల్లో ఉపాధ్యాయులు విద్యార్థులకు మెలకువలు నేర్పించాలని అకడమిక్‌మానిటరింగ్ అధికారి సుజన ఆదేశించారు. దేచవరంమోడల్‌స్కూల్లో ఆమె తనిఖీచేసి విద్యార్థులతోమాట్లాడారు. ప్రిన్సిపాల్ వెళాంగినిమేరి పాల్గొన్నారు. ఐసీడీఎస్ ద్వారా 10వ తరగతి, ఇంటర్ బాలబాలికలకు పోషకాహారం వ్యక్తిగత ఆరోగ్యం, పరిశుభ్రత ప్రాముఖ్యం గురించి అవగాహన కల్పించారు.

మద్యం మత్తులో యువకుల వీరంగం

బెల్లంకొండ, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): మద్యంమత్తులో నడిరోడ్డుపై యువకులు వీరంగం చేసిన ఘటన మండలంలోని క్రాస్‌రోడ్డు వద్ద శుక్రవారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం మేరకు.. బెల్లంకొండ గ్రామానికి చెందిన బాషా, జానీ అనే ఇద్దరు యువకులు కొండమోడు నుంచి బెల్లంకొండ వెళ్లేందుకు ఆర్టీసీ బస్సు ఎక్కారు. బెల్లంకొండ క్రాస్‌రోడ్డు సమీపంలోకి రాగానే బస్సులో చిందులువేస్తూ బస్సు ఆపాలని ప్రయాణికులను తీవ్రంగా దూషించారు. అనంతరం బెల్లంకొండ క్రాస్‌రోడ్డు వద్ద దిగి అటూఇటూ వెళ్లే వాహనాలను ఆపుతూ రోడ్డుపై పడుకున్నారు. ప్రయాణికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్‌ఐ ప్రవీణ్ వీరిని స్టేషన్‌కు తరలించారు.

ఎరువులకు బిల్లులు ఇవ్వాలి

పెదకూరపాడు, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): ఎరువులు కొనుగోలు చేసిన ప్రతి రైతుకు బిల్లులు ఇచ్చి రైతుల సంతకం తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జగ్గారావు అన్నారు. పెదకూరపాడులోని ఎరువుల దుకాణాలను శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువులు గరిష్ట చిల్లర ధరకు మించి అమ్మరాదని, అధికధరలకు అమ్మితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామ రైతు సేవా కేంద్రాల ద్వారా ఎరువులు పంపిణీ మూడు రోజుల్లో చేయనున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఎరువుల నిల్వలు, అమ్మకం బిల్లులను పరిశీలించారు. వారివెంట 75 తాళ్ళూరు వ్యవసాయ సహకార సంఘం చైర్‌పర్సన్ ఏటుకూరి రత్నకుమార్, ఏవో ఈ కృష్ణయ్య ఉన్నారు.

మాచర్లను అభివృద్ధి చేసుకుందాం

● మున్సిపల్ చైర్మన్ మదార్‌సాహెబ్



కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్న చైర్మన్ మదార్‌సాహెబ్, మాట్లాడుతున్న కౌన్సిలర్ అరుణకుమారి

మాచర్లటౌన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మాచర్ల పురపాలక సంఘంలో కౌన్సిలర్లందరూ జవాబుదారీగా పనిచేసి కలిసికట్టుగా నిర్ణయాలు తీసుకొని పట్టణాన్ని అభివృద్ధి పరుచుకుందామని మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్‌సాహెబ్ అన్నారు. శనివారం పట్టణంలోని పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన కౌన్సిల్ సాధారణ సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో 1వ వార్డు కౌన్సిలర్ గట్ల అరుణకుమారి మాట్లాడుతూ అజెండా తయారు చేసిన అధికారులు ముందుగా కౌన్సిలర్లకు సమాచారం ఇచ్చి రూపొందించాలని కోరారు. 29వ వార్డు కౌన్సిలర్ సుభాని ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ అధికారులు కౌన్సిలర్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని, తన వార్డులో సీసీ రోడ్డు వేయాలని గత సమావేశంలో ఆమోదిస్తే అది రద్దు చేస్తూ ఈ సమావేశంలో అజెండాలో ఉంచారని, కనీసం సమాచారం కూడా మాకు తెలియజేయలేదని సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. చైర్మన్ మదార్‌సాహెబ్ సమాధానమిస్తూ ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి సూచనల మేరకు సీసీ రోడ్డు ఉన్నచోట మరలా కొత్త రోడ్డు వేయవద్దని మట్టి రోడ్డు ఉన్న చోటనే కొత్త రోడ్డు వేయాలని సూచించినట్లు సమాధానమిచ్చారు. పురపాలక సంఘంలో జరిగిన పనులపై కౌన్సిల్ సభ్యులు ప్రత్యక్షంగా పరిశీలించాకే బిల్లుల చెల్లింపుపై నిర్ణయాలు తీసుకోవాలని కౌన్సిలర్ సుభాని కోరగా చైర్మన్ స్పందిస్తూ వైస్ చైర్మన్‌తో కలిపి ఐదుగురు సభ్యులతో కూడిన కౌన్సిలర్ల బృందాన్ని ఏర్పాటు చేసి చేస్తున్న పనులు, తీసుకోబేయే నిర్ణయాలపై వారి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకొని కమిటీ వేయనున్నట్లు తెలిపారు. మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యుడిగా మారెడ్డి శ్రీనివాసరెడ్డిని నియమించేందుకు కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. అజెండాలోని 14 అంశాలు కౌన్సిల్ ఆమోదం పొందాయి. ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్స్ యర్రాకుల సిద్దమ్మ సిద్దయ్య యాదవ్, కలివెల జ్యోతి, అధికారులు పాల్గొన్నారు.

ఆక్రమణలను తొలగించాలి

● వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్



సమావేశంలో పాల్గొన్న చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసీ

సత్తెనపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని అమరావతి బస్టాండ్ సెంటర్లో ఉన్న ఆక్రమణలను తొలగించాలని 7వ వార్డు కౌన్సిలర్ రంగిశెట్టి సుమన్ మున్సిపల్ అధికారులను కోరారు. శనివారం చైర్‌పర్సన్ చల్లంచర్ల లక్ష్మీతులసీ అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో సుమన్ మాట్లాడుతూ తాలూకా సెంటర్లో అన్నక్యాంటీన్ ప్రాంతంలో ఆక్రమణలను తొలగించిన మున్సిపల్ అధికారులు అమరావతి బస్టాండ్ వద్ద ఆక్రమణలను తొలగించటంలో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ప్రశ్నించారు. త్వరలో అమరావతి బస్టాండ్ సెంటర్లో కూడా ఆక్రమణలను తొలగిస్తామని టీపీవో రాధాకృష్ణ తెలిపారు. ఎజెండాలో పొందుపరిచిన వివిధ అంశాలను సమావేశంలో పాల్గొన్న కౌన్సిలర్లు ఏకగ్రీవంగా ఆమోదించారు. మున్సిపల్ ఫ్లోర్ లీడర్ తురగా మేరీ గ్రేస్ మాట్లాడుతూ పట్టణంలో కుక్కల బెడదతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని కోరారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని కమిషనర్ తెలిపారు. సమా వేశంలో కౌన్సిలర్లు గుజ్జర్లపూడి సతీష్, అచ్యుత శివప్రసాదు, నాగుల్ మీరాన్, బండి రాజ్యలక్ష్మి, ఆకుల రమేష్, జానీ బాషా, కంభంపాటి అబ్రహం, కటకం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యలపై దద్దరిల్లిన సర్వసభ్య సమావేశం

● అధికారులను నిలదీసిన టీడీపీ నాయకులు



రెవెన్యూ సమస్యలపై అధికారులను ప్రశ్నిస్తున్న టీడీపీ నాయకులు

మాచవరం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మండల పరిషత్ కార్యాల యంలో శనివారం జరిగిన సర్వ సభ్య సమావేశం భూ సమస్యలతో దద్దరిల్లింది. కొత్తపాలెం గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు మాల పాటి మల్లయ్య ఆకురాజుపల్లి శివారులో అన్నదమ్ములు భాగ పంపిణీ ల రిజిస్ట్రేషన్ చేయించుకోగా ఒకే ఎల్‌పీ నెంబరుపై ముగ్గురు పేర్లు వచ్చాయని, దీంతో వ్యవసాయశాఖ అధికారులు పంట నమోదు చేయటం వీలు పడదంటూ చెప్పారని, ఇలా ఎవరు చేశారంటూ సర్వ సభ్య సమావేశంలో అధికారులు ప్రశ్నించారు. కార్యాలయం చుట్టూ నెలల తరబడి తిరుగుతున్నప్పటికీ రెవెన్యూ సమస్యలు పరిష్కారం కావటం లేదని ఆవేదన వెలుబుచ్చారు. చెన్నాయపాలెం మాజీ సర్పంచ్ బొగ్గవరపు అంజయ్య రెండు ఎకరాలు సర్వే చేయటానికి వా రం పది రోజులు పడుతుందని, వందల ఎకరాలు ఒకే రోజులో ఎలా చేశారంటూ అధికారులను ప్రశ్నించారు. గతంలో 1బీ అడంగల్ వచ్చిన ప్పటికీ ఇప్పుడు ఎందుకు రావటం లేదంటూ డిప్యూటీ తహసీల్దార్ స్రవంతిని ప్రశ్నించారు. దీనికి స్పందించిన ఆమె ఇది మన గ్రామమో, మండల సమస్య కాదని, రాష్ట్రం మొత్తం ఇదే పరిస్థితి ఉందని సమాధానం చెప్పారు. కార్యక్రమంలో డీఎల్‌డీవో గబ్రూనాయక్, జడ్పీ టీసీ శివయాదవ్, కో-ఆప్షన్ సభ్యులు జానీ, ఎంపీ డీవో చిరంజీవి, టీడీపీ మండల కన్వీనర్ బడిగుంచల వెంకటేశ్వర్లు, నాయకులు యడ్ల పల్లి రామారావు, యామని రామారావు, జమ్మిగుంపుల వెంకటేశ్వర్లు, పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్‌పర్సన్ కేవీ సుబ్బారావు

కౌన్సిలర్లను గౌరవించాలి

● సమావేశంలో కౌన్సిలర్లు..

పిడుగురాళ్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): సచివాలయాల్లో కౌన్సిలర్లకు సరైన గౌరవం ఇవ్వాలని వైసీపీ కౌన్సిలర్లు మున్సిపల్ చైర్‌పర్సన్ కొత్త వెంకట సుబ్బారావు దృష్టికి తీసు కొచ్చారు. శనివారం మున్సిపల్ సమావేశంలో గుర్రం అప్పిరెడ్డి, మాదాల కిరణ్, వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ వార్డుల్లో ఏ పనులు చేస్తున్నారో. సచివాలయాల్లో జరిగే కార్యక్రమాల్లో మాకుసరైన గౌరవం ఇచ్చేలా చూడాలన్నారు. వార్డుల్లో మేము ప్రతిపాదించే కొన్ని పను లు కూడా ఆమోదించి పనులు జరిగేలా చూడాలని కౌన్సిలర్లు సమావేశం దృష్టికి తీసు కొచ్చారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కొత్త వెంకట సుబ్బారావు మాట్లాడుతూ కౌన్సిలర్లకు తగిన గౌరవం ఇస్తూనే ఉన్నామని, ఎక్కడైనా పొరపాటు జరిగితే తమదృష్టికి తీసుకురావాలన్నారు. పట్టణాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. కమిషనర్ ఐ శ్రీనివాసులు, ఏఈ రోహిణి, పలువురు కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

నీటి కుళాయిలపై డిపాజిట్ తగ్గించాలి

కౌన్సిలర్లు డిమాండ్



సమావేశంలో కౌన్సిలర్ షరీఫ్ ప్రశ్నలకు సమాధానం ఇస్తున్న కమిషనర్ వెంకటేశ్వరరావు

దాచేపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : దాచేపల్లి నగర పంచాయతీలో నీటి కుళాయిలు ఏర్పాటుపై చేపట్టిన డిపాజిట్లు అధికంగా ఉన్నాయని, వీటిని తక్షణమే తగ్గించాలని కౌన్సిలర్లు నగర పంచాయతీ సమావేశంలో డిమాండ్ చేశారు. శనివారం దాచేపల్లి నగర పంచాయతీ సమావేశం 1వ సచివాలయంలో జరిగింది. 14వ వార్డు కౌన్సిలర్ షరీఫ్ మాట్లాడుతూ దాచేపల్లిలోని నాగులేరుపై లో లెవల్ చప్టా నిర్మించాలని కోరారు. నగర పంచా యతీలో నూతనంగా నిర్మించిన పోస్టాఫీసు కార్యాలయాన్ని ప్రారంభించాలన్నారు. నగర పంచాయతీలో పని చేసే కార్మికులపై కక్ష సాధింపు చర్యలు తగదని కౌన్సిలర్లు ముక్తకంఠంగా అధికారులను కోరారు. సాధారణ బడ్జెట్‌లో ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో కమిషనర్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల అభివృద్ధికి కూటమి ప్రాధాన్యం



క్రీడాకారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

సత్తెనపల్లి రూరల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : క్రీడల అభివృద్ధికి కూటమి ప్రాధాన్యం ఇవ్వడమే కాకుండా క్రీడాకారులను ఎంతగానో ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. మండలం లోని ధూళిపాళ్ళ వద్ద గల లయోలా ఇంజనీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో 12వ సీనియర్ మహిళల ఇంటర్ డిస్ట్రిక్ట్ సాఫ్ట్‌బాల్ పోటీలను ఎమ్మెల్యే శనివారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యమన్నారు. క్రీడల్లో రాణించే వారికి మంచి భవిష్యత్తు ఉం టుందన్నారు. అటువంటి వారికి ప్రభుత్వాలు నిర్వహించే రాత పరీక్షల్లో రిజర్వేషన్ ఇవ్వాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే అన్నారు. జ్యోతి ప్రజ్వలన చేసి పోటీలను ప్రారంభించారు. పోటీల నిర్వాహకులు ఎమ్మెల్యేను పూలమాలలతో సత్కరించగా నిర్వాహకులను కూడా ఎమ్మెల్యే శాలువా కప్పి అభినందించారు. కార్యక్రమంలో టీడీపీ నాయ కులు దరువూరి నాగేశ్వరరావు, కూటమి నాయకులు, పలువురు పీఈటీలు, పోటీల నిర్వాహకులు పాల్గొన్నారు.

ఉత్కంఠ భరితంగా సాగిన పోటీలు

రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి 12 జిల్లాల సీనియర్ ఉమెన్స్ సాఫ్ట్‌బాల్ జట్లు పోటీలకు హాజరైనట్టు సాఫ్ట్‌బాల్ ప్రెసిడెంట్ వంశీ కృష్ణారెడ్డి, సెక్రటరీ సామంత్‌రెడ్డిలు తెలిపారు. మొదటి క్వార్టర్ ఫైనల్ లో 11-0 స్కోరుతో కర్నూలు జట్టుపై కడప జట్టు, రెండో క్వార్టర్ ఫైనల్‌లో 3-2 తేడాతో అనంతపురంపై కృష్ణా జట్టు, మూడో మ్యాచ్‌లో శ్రీకాకుళంపై 6:2 తేడాతో గుంటూరు జట్లు విజయం సాధించాయి.

ఘనంగా వినాయకుడి విగ్రహ నిమజ్జనం



పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే యరపతినేని

రెంటచింతల, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): వినాయకచవితి వేడుకల్లో శనివారం నాటికి సత్రశాల వద్ద కృష్ణానదిలో సుమారు 50 విగ్రహాలను నిమజ్జనం చేసినట్లు ఎస్‌ఐ నాగార్జున చెప్పారు. కంభంపాడు పెద్దకాలువ, బుగ్గవాగు రిజర్వాయర్‌లోనూ నిమజ్జనం చేస్తున్నారు. రెం టాలకి చెందిన ఇగుటూరి రాజశేఖరరెడ్డి 90 కేజీల లడ్డూను రూ.6.40 లక్షలకు కైవశం చేసుకున్నాడు.

● దుర్గి మండలంలోని పలు గ్రామాల్లో వినాయకుని విగ్రహాల నిమజ్జన వేడుకలు భక్తిశ్రద్దలతో నిర్వహించారు. అడిగొప్పుల వద్ద నాగార్జునసాగర్ కుడికాలువలో వినాయకుడిని నిమజ్జనం చేశారు.

● కారంపూడిలో ఆర్యవైశ్య యువజన సంఘం ఆధ్వర్యాన నిర్వహించిన నిమజ్జన ఉత్సవాల్లో బేతాళనృత్యాలు అలరించాయి. లడ్డుప్రసాద వేలంలో రూ.1,71,000కు బొమ్మూరు సత్యానారాయణ అండ్ సన్స్ దక్కించుకున్నారు.

● గురజాల బార్ అసోసియేషన్ ఆధ్వర్యాన కోర్టు ప్రాంగణంలోని విగ్రహాన్ని కుడికాలువలో నిమజ్జనం చేశారు.

● మాచర్ల మండలం బెల్లంకొండ వారిపాలెంలో వినాయకుడి విగ్రహాన్ని కుడికాలువలో నిమజ్జనం చేశారు.

● దాచేపల్లి మండలంలోని పొందుగుల, తంగెడ గ్రామాల సమీపంలోని కృష్ణానదిలో విగ్రహ నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు.

● బెల్లంకొండ మండలంలోని పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు.

చవితి వేడుకల్లో ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల: ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు శుక్రవారం రాత్రి పట్టణంలోని పలు వినాయక మండపాలను సందర్శించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో తురకా వీరస్వామి, పాండురంగ శ్రీను, వడ్డవల్లి సర్వేశ్వరరావు, సాంబశివరావు, నూతి నారాయణ, కొల్లి రామకృష్ణ, నల్లపాటి శ్రీను, పిల్లి చెన్నారావు, కొల్లి తిరుపతి, సయ్యద్ అమీర్‌అలి పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యానేరం



నకరికల్లు: మాట్లాడుతున్న అడిషనల్ సీనియర్ న్యాయాధికారి లావణ్య

కారంపూడి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): బాల్యవివా హాలు చట్టరీత్యానేరమని గురజాల సీనియర్ న్యాయాధికారి శ్రీనివాసరావు అన్నారు. కారంపూడిలోని ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్లో శనివారం బాల్యవివాహాలు, ముందస్తు గర్భధారణ, వాటి దుష్ప్రభావాలపై ఆయన విద్యార్థినులకు వివరించారు. పోక్సో, నిర్బంధ విద్యాహక్కు చట్టం గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో న్యాయవాది సాల్మన్‌రాజు పాల్గొన్నారు.

చట్టపరమైన అంశాలపై అవగాహన కలిగి ఉండాలి

నకరికల్లు: ప్రజలు చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి ఎన్ లావణ్య అన్నారు. శనివారం రూపెనగుంట్లలో నరసరావుపేట మండల న్యాయసేవాకమిటీ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞానసదస్సు నిర్వహించారు. సదస్సులో లావణ్య మాట్లాడుతూ బాల్యవివాహాల వల్ల కష్టనష్టాల గురించి తెలిపారు. రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల గురించి వివరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సెక్రటరీ రామినేని ప్రసాదు, తహసీల్దార్ కే పుల్లారావు, ఎస్‌ఐ సురేష్, సీహెచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. కాగా చేజర్ల కపోతేశ్వరస్వామిని అడిషనల్ సీనియర్ సివిల్ జడ్జి ఎన్ లావణ్య దర్శించుకున్నారు.



చట్టాలపై విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న న్యాయాధికారి శ్రీనివాసరావు

బాల్య వివాహాలపై అవగాహన

పిడుగురాళ్ల: పాఠశాల వయసులో చిన్నారులు ఉన్నత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని చదువుకోవాల్సిన అవసరం ఉందని పిడుగురాళ్ల జూనియర్ సివిల్ కోర్టు న్యాయాధికారి టి.ప్రవల్లిక తెలిపారు. శనివారం పిడుగురాళ్ల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు న్యాయ అవగాహనసదస్సులో న్యాయాధికారి ప్రవల్లిక మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని.. ఎక్కడైనా అలాంటి విషయాలు మీ దృష్టికివస్తే ఉపాధ్యాయులకు, పోలీసులకు చెప్పాలన్నారు. అనంతరం విద్యార్థులకు పలు పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్స్, బాక్స్‌లు అందజేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కుమారస్వామి, కార్యదర్శి వెంకటేశ్వర్లు, న్యాయవాది మాణిక్యం, ఎస్‌ఐ శివ నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

స్త్రీశక్తి సభలు విజయవంతం చేయాలి

దాచేపల్లి, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): పిడుగురాళ్ళలో జరిగే స్త్రీశక్తి సభను విజయవంతం చేయాలని అధికారులు, కూటమినేతలు యానిమేటర్లను, డ్వాక్రా గ్రూపు లీడర్లను కోరారు. శనివారం దాచేపల్లిలోని స్త్రీశక్తి కార్యాలయంలో ఎంపీడీవో దేవరపల్లి వీరయ్య ఆధ్వర్యంలో సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ సెప్టెం బరు 1వ తేదీన పిడుగురాళ్ళలో జరిగే స్త్రీశక్తి సభకు మహిళలు పదివేల మందికి పైగా హాజరుకావాలని కోరారు. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు అధ్యక్షతన పిడుగురాళ్ళలో జరిగే సభకు హోంమంత్రి వంగలపూడి అనిత, విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి, గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి, ఇతర ప్రముఖులు ముఖ్యఅతిథులుగా హాజరుకానున్నారు. గ్రామా ల నుంచి ప్రతి ఒక్కరు అధికసంఖ్యలో తరలి వచ్చి సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తంగెళ్ళ శ్రీను, బద్రి, నర్ర పుల్లయ్య, నెల్లూరు రామకోటయ్య, పగడాల భాస్కరరావు, వేముల వినోద్‌రెడ్డి, పురంశెట్టి పరంజ్యోతి, సొసైటీ నారాయణ, ఐనాల శ్రీరాములు, ముస్యం శ్రీను, కూరాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

స్త్రీశక్తి మహాసభకు ఏర్పాట్లు వేగవంతం

పిడుగురాళ్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): స్త్రీశక్తి మహాసభ సోమవారం నిర్వహించేందు కు అన్ని ఏర్పాట్లు వేగవంతమయ్యాయి. ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తనయుడు నిఖిల్, పార్టీ శ్రేణులు, అధికారులు జానపాడు రోడ్డులో నిర్వహించనున్న సభా ప్రాంతాన్ని శనివారం సాయంత్రం పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ ఐ శ్రీనివాసులు, ఏఈ రోహిణి, పట్టణ సీఐ వెంకట్రావు, పార్టీ శ్రేణులు పాండురంగ శ్రీను, వడ్డవల్లి సర్వేశ్వరరా వు, తురకా వీరస్వామి, ముప్పాళ్ల సాంబయ్య, గండికోట వెంకటేశ్వర్లు, యడ్లపల్లి శివ, దియ్యా రామకృష్ణ, ముప్పన వెంకటేశ్వర్లు తదితర నాయకులు సభా ప్రాంతాన్ని పరిశీలిం చారు.

ఆంధ్రజ్యోతి
దినపత్రికలో అన్ని రకముల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
సంప్ర॥ 99854 11225 | 99854 01330
99854 01690 | 99854 77867

ఆడపడుచులకు కృతజ్ఞతలు

● ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి

మాచర్లటౌన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): సూపర్‌సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమంలో భాగంగా కారంపూడిలో నిర్వహించిన స్త్రీశక్తి పథకం అమలు విజయోత్సవ సభను జయప్రదం చేసిన నియోజకవర్గ మహిళలకు మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మహిళల ఆర్థిక చేయూత కోసం తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి బృహత్తర పథకాలను తీసుకొచ్చి మహిళల ఆర్థిక ప్రగతికి దోహదపడుతున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు మహిళా లోకం రుణపడి ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. విజయోత్సవ సభకు మండలాలు, గ్రామాలు నుంచి వేలాదిగా తరలివచ్చి భాగస్వాములైన మహిళలకు, స్వచ్ఛంద సేవా సంస్థల ఆడపడుచులకు, కూటమి మహిళా నేతలకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

● కారంపూడిలో శనివారం ఆర్‌అండ్‌బీ బంగ్లాలో టీడీపీ మండల అధ్యక్షుడు గోళ్ల సురేష్‌యాదవ్ మాట్లాడుతూ స్త్రీశక్తి భారీ బహిరంగ సభకు హాజరై విజయవంతం చేసిన మహిళలకు కృతజ్ఞతలు తెలిపారు.



తల్లిదండ్రుల పోషణ ఫిర్యాదులపై విచారణ జరుపుతున్న ఆర్డీవో మురళీకృష్ణ

తల్లిదండ్రుల పోషణ బాధ్యత సంతానానిదే

● గురజాల ఆర్డీవో మురళీకృష్ణ

గురజాలటౌన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): తల్లిదండ్రులను పోషించాల్సిన బాధ్యత వారి సంతానానిదేనని గురజాల డివిజన్ తల్లిదండ్రుల, వయోవృద్ధుల పోషణ, సంక్షేమ చట్టం ట్రిబ్యునల్ చైర్మన్, ఆర్డీవో మురళీకృష్ణ అన్నారు. శనివారం స్థానిక రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో ట్రిబ్యునల్‌కు అందిన ఫిర్యాదులపై విచారణ జరిపారు. ఆర్డీవో మురళీకృష్ణ మాట్లాడుతూ ఆస్తులు రాయించుకొని తల్లిదండ్రులను చూడకుండా బయటకు గెంటేస్తుండడం చాలా బాధాకరమన్నారు. గురజాల డివిజన్ పరిధిలో 25 మంది తల్లిదండ్రులు ఫిర్యాదులు చేశారని, ఏడు ఫిర్యాదులను పరిష్కరించామని చెప్పారు. ప్రతి శనివారం రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో విచారణ చేపడతామన్నారు.

అపర భగీరథుడు సీఎం చంద్రబాబు

● టీడీపీ సీనియర్ నేత యాగంటి

మాచర్లటౌన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): అపర భగీరథుడు సీఎం చంద్రబాబునాయుడు అని టీడీపీ సీనియర్ నేత, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జునరావు అన్నారు. శనివారం పట్టణంలోని తన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. టీడీపీ ఆవిర్భావం నుంచి ఎన్టీఆర్ తాగు, సాగునీటికి అధిక ప్రాధాన్యతనిస్తూ రాష్ట్రంలో లిఫ్ట్ ఇరిగేషన్లు నిర్మించారన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో సీఎం చంద్రబాబునాయుడు పట్టిసీమ ప్రాజెక్ట్ ద్వారా గోదావరి జలాలను పులివెందుల, చిత్తూరు జిల్లాకు తాగు, సాగు నీరు అందించారన్నారు. రూ.12,500 కోట్లతో రాయలసీమలోని ప్రాజెక్టులను 80 శాతం పూర్తి చేశారన్నారు. నరసరావుపేట ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డిల కృషితో వరికపూడిశెల ప్రాజెక్ట్ పూర్తవుతుందన్నారు. వైసీపీ తప్పుడు ప్రచారాలను ఎవరూ నమ్మవద్దన్నారు. ఈ సమావేశంలో తిక్కా కొండలు, శ్యామరాజపురం సర్పంచ్ రామారావు, డాన్ శ్రీను, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నంశెట్టి కృష్ణ, దుర్గాకుల ప్రసాద్, మస్తాన్‌వలి, రఫి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న గణపతి నవరాత్రులు



అచ్చంపేట రోడ్డులో వినాయకుని విగ్రహం వద్ద పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కన్నా

సత్తెనపల్లి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని వివిధ ప్రాంతా ల్లో ఏర్పాటు చేసిన గణపతి నవరాత్రుల మండపాల్లో గణేష్ ఉత్సవా లు ఘనంగా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ, టీడీపీ నేతలు 24వ వార్డులో, అచ్చంపేట రోడ్డులో ఏర్పాటు చేసిన విగ్రహా లను సందర్శించి పూజలు చేశారు. స్వామి వారి ప్రసాదాలను స్వీకరిం చారు. కన్నా లక్ష్మీనారాయణ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్నదానం చేశారు. పట్టణంలోని అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయకుని మండపాల్లో భక్తులు పూజలు చేశారు. కార్యక్ర మంలో ఎలినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, మస్తాన్‌వలి, నూర్ బాషా, జానీబాబు, కట్టా శంకరరావు, పోతుగంటి నరసింహారావు, మక్కపాటి రవి చంద్ర తదితరులు పాల్గొన్నారు. సత్తెనపల్లి మండలంలోని రెంటపాళ్ళ శివాలయం వద్ద, గ్రామంలోని ఐదు ప్రదేశాల్లో ఏర్పాటుచేసిన వినాయకుడి విగ్ర హాల వద్ద ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ప్రత్యేకపూజలు నిర్వహించారు. కార్య క్రమంలో టీడీపీ నాయకులు మక్కపాటి రామచంద్రరరావు, కొదమల కోటేశ్వ రరావు, చెన్నమల్లు మోహనబాబు, విగ్రహకమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



మహోన్నతంగా మోడల్ లైబ్రరీ


గ్రంథాలయంలో జరుగుతున్న రీడింగ్‌రూమ్ పనులు



రూ 1.30 కోట్ల వ్యయంతో మౌలికవసతుల కల్పన

యువత శిక్షణ కోసం స్టడీసర్కిల్, డిజిటల్ లైబ్రరీ

మంగళగిరి, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు...ఆధునిక దేవాలయాలని నానుడి...ఆ సంగతేమో కానీ...తాను ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో యువత పోటీ పరీక్షలలో రాణించి మెరుగైన.. స్థిరమైన జీవనోపాధిని పొందాలన్నది మంత్రి నారా లోకేశ్ అభిమతం. అందుకే మంగళగిరిలో వున్న శాఖా గ్రంథాలయాన్ని పోటీ పరీక్షలకు పనికొచ్చే గొప్ప విజ్ఞాన భాండాగారంగా తీర్చిదిద్దే కార్యక్రమానికి ఆయన శ్రీకారం చుట్టారు. ఈ లక్ష్యసాధన కోసం దీనిని రూ1.30 కోట్ల వ్యయంతో ఆదర్శ గ్రంథాలయంగా అభివృద్ధి చేయిస్తున్నారు. అవసరమైతే మరిన్ని నిధులను వెచ్చించి అయినా విద్యార్థులు, యువతకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వనరులను సైతం గ్రంథాలయంలో అందుబాటులోకి తెచ్చేందుకు లోకేశ్ సిద్ధంగా వున్నారు. స్థానిక శాసనసభ్యునిగా తనవంతు సహకారాన్ని, చేయూతను వారికి అందించాలన్న లక్ష్యసాధనలో భాగంగానే మోడల్ లైబ్రరీ స్థాపనకు శ్రీకారం చుట్టారు. నగరంలోని పానకాలస్వామి మెట్ల మార్గం వెంబడి శివాలయానికి ఉత్తరంగా సుమారు 30 సెంట్ల విస్తీర్ణంలో శాఖా గ్రంథాలయం వుంది. దీనిని 1993లో అప్పటి శాసనసభ్యుడు, స్వర్గీయ గోలి వీరాంజనేయులు కృషితో నిర్మించగా, నాటి ఉన్నత విద్యాశాఖ మంత్రి పాటి రాజం ప్రారంభించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఈ గ్రంథాలయం బాగోగులపై ఎవరూ సరిగ్గా దృష్టి పెట్టలేదు. దీంతో గ్రంథాలయంలో సమస్యలు పేరుకుపోయాయి.

రాష్ట్ర విభజనానంతరం 2014లో అధికారంలోకి వచ్చిన టీడీపీ ప్రభుత్వం 2017-19 పీరియడ్‌లో దీనిని జీ+1 భవన సముదాయంగా అభివృద్ధి చేసి రాష్ట్రగ్రంథాలయ శాఖను ఏర్పాటు చేసింది. అయితే 2024 ఎన్నికల్లో మంగళగిరి నుంచి విజయం సాధించిన నారా లోకేశ్ మంగళగిరిలో ఓ మోడల్ లైబ్రరీని ఏర్పాటు చేయాలని నిర్ణయించి రూ 1.30 కోట్ల వ్యయంతో ప్రస్తుత శాఖా గ్రంథాలయాన్ని అన్నీ రకాల మౌలిక సదుపాయాలతో ఆధునీకరిస్తున్నారు. గ్రౌండులో వున్న భవన సముదాయాన్ని విద్యార్థులు, స్థానికులకు ఉపకరించేవిధంగా వివిధరకాల పుస్తకాలతో కూడిన సాధారణ గ్రంథాలయంగా అభివృద్ధి చేయిస్తున్నారు. పై అంతస్తులో స్టడీసర్కిల్, డిజిటల్ లైబ్రరీని అందుబాటులోకి తెస్తున్నారు. అంటే పై అంతస్తు అంతా పోటీ పరీక్షలకు హాజరయ్యే యువతకు అవసరమయ్యే అన్నీ రకాల పుస్తకాలతో కూడిన డిజిటల్ లైబ్రరీ వుంటుంది. దీంతోపాటు ఆన్‌లైన శిక్షణ తరగతులకు హాజరయ్యేలా తగిన సదుపాయాలను కల్పిస్తున్నారు. ఇందుకోసం 25వరకు కంప్యూటర్లు, డిజిటల్ స్ర్కీన్‌లను ఏర్పాటు చేస్తున్నారు. అలాగే మొత్తం లైబ్రరీలో అన్నీ గదులకు ఏసీ సౌకర్యాన్ని అందించే విధంగా సన్నాహాలను చేస్తున్నారు. వచ్చే సెప్టెంబరు మాసంలో ఈ మోడల్ లైబ్రరీని ప్రారంభించాలన్న లక్ష్యంతో పనులను వేగంగా సాగుతున్నాయి.


ఆధునీకరిస్తున్న మంగళగిరి శాఖా గ్రంథాలయం

స్త్రీ శక్తికి సన్నాహాలు

రేపు పిడుగురాళ్లలో ఎమ్మెల్యే యరపతినేని ఆధ్వర్యంలో..

- హాజరుకానున్న 30 వేల మంది మహిళలు
- ముఖ్యఅతిథులుగా హోంమంత్రి అనిత

పిడుగురాళ్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మహిళల కోసం కూటమి ప్రభుత్వం ప్రారంభించిన స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకం విజయోత్సవ సభను నిర్వహించేందుకు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు సన్నద్ధమయ్యారు. సోమవారం పిడుగురాళ్ల జానపాడు రోడ్డులో 30 వేల మందికి పైగా మహిళలతో ఈ కార్యక్రమం జరగనుంది.

సెప్టెంబరు 1వ తేదీనే ఎందుకంటే..

విభజన సమయంలో రాష్ట్ర పరిస్థితి అగమ్యగోచరంగా ఉన్న పరిస్థితుల్లో చంద్రబాబు ఆత్మగౌరవ పర్యటనను యరపతినేని భరోసాతో గురజాల నియోజకవర్గం పొందుగల నుంచి ప్రారంభించారు. అప్పుడు ఎమ్మెల్యే యరపతినేని ఆధ్వర్యంలో సుమారు లక్ష మందికి పైగా పార్టీ శ్రేణులు కదం తొక్కారు. ఆనాటి ఉత్సాహంతో చంద్రబాబు రాష్ట్రం అంతటా ఆత్మగౌరవ యాత్ర కొనసాగించడంతో 2014లో మరలా రాష్ట్రంలో టీడీపీ జెండా రెపరెపలాడింది. అందుకే సెప్టెంబరు 1ని అటు చంద్రబాబు, ఇటు ఎమ్మెల్యే యరపతినేని ప్రత్యేకమైన రోజుగా భావిస్తారు. గత అసెంబ్లీ సమావేశాలలోను ముఖ్యమంత్రి చంద్రబాబు ఇదే విషయాన్ని ప్రస్తావిస్తూ ఆనాడు యరపతినేని చూపిన చొరవతోనే తాను ఆత్మగౌరవయాత్ర కొనసాగించిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. సెప్టెంబరు 1 తనకు ఎంతో ప్రత్యేకమైన రోజు కావడంతోనే అదే రోజున యరపతినేని స్త్రీ శక్తి విజయోత్సవ సభను చేయతలపెట్టారు. గత ఎన్నికలకు ముందు టీడీపీ యువనేత నారా లోకేశ్ చేపట్టిన యువగళం పాదయాత్ర సందర్భంగా గురజాల నియోజకవర్గంలోని పిడుగురాళ్లలో సుమారు 70 వేల మందికి పైగా పార్టీ శ్రేణులతో ఎమ్మెల్యే యరపతినేని పెద్ద బహిరంగసభను నిర్వహించారు. ఆనాడు యువగళం సభ విజయవంతం అయిన ప్రాంతంలోనే ఇప్పుడు స్త్రీ శక్తి సభ జరగనుంది.


పిడుగురాళ్ల జానపాడు రోడ్డులో స్త్రీ శక్తి మహాసభ ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు తదితరులు

సభకు ముఖ్య అతిథిగా హోంమంత్రి

పిడుగురాళ్లలో సోమవారం జరుగనున్న స్ర్తీశక్తి విజయోత్సవ సభకు ఎమ్మెల్యే యరపతినేని వినూత్నంగా ఆలోచన చేశారు. సభా వేదికపై ముఖ్యఅతిథిగా హోంమంత్రి అనిత, నంద్యాల ఎంపి బైరెడ్డి శబరి, గుంటూరు-2 ఎమ్మెల్యే గల్లా మాధవితో పాటు పలువురు మహిళా ప్రజాప్రతినిధులు, పార్టీ పదవు లున్న మహిళలకు స్థానం కల్పించనున్నారు. సభకు నియోజక వర్గంలోని పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి మహిళామణులే అత్యధికంగా రావాలని ఎమ్మెల్యే యరపతినేని పిలుపునివ్వ డంతో మహిళలు అధిక సంఖ్యలో హాజరుకానున్నారు.

పేదలకు.. తోడ్పాటు

(5వ పేజీ తరువాయి)

పెట్టుకుని రీసెటిల్‌మెంట్ యాక్షన్ ప్లాన్ అమలు చేయనున్నారు. రాజధాని అమరావతిలో మార్చి, 2015లో నిర్వహించిన సోషియో ఎకనమిక్ సర్వే అనంతరం 2018 నాటికి అప్‌డేట్ చేసిన ప్రకారం 21,530 మంది భూమిలేని పేదలు ఉన్నారు. అనూహ్యంగా ఫిబ్రవరి 1, 2025 నాటికి భూ మిలేని పేదలు 17,164గా తేలారు. వీరిలో 857 భూమిలేని కుటుంబాలు ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకాలను అందుకుంటున్నాయి. స్కిల్ డెవలప్‌మెంట్ వంటి కార్యక్రమాలు కూడా భూమిలేని పేదలకు ఉపాధి అవకాశాలను కల్పించాయి. పదేళ్లపాటు నెలకు రూ.2,500 చొప్పున పెన్షన్ అందిస్తోంది. ఆ తర్వాత రూ.5 వేలకు పెంచింది. 2015-16లో రూ.58.41 కోట్ల పెన్షన్లు ఇవ్వగా, 2024-25 నాటికి రూ.94.51 కోట్ల మేర పెన్షన్లు ఇచ్చారు. ఈ పదేళ్లలో రూ.631.51 కోట్లను పెన్షన్‌గా ఇచ్చారు. ఇల్లులేని వారి కోసం గృహ నిర్మాణ పథకాన్ని చేపట్టింది. టిడ్కో ఇళ్ల నిర్మాణంలో భాగంగా రాజధాని అమరావతిలోని అనంతవరం, దొండపాడు, తుళ్లూరు, ఐనవోలు, మందడం, నిడమర్రు, నవులూరు, పెనుమాక గ్రామాల్లో 44.5 ఎకరాల విస్తీర్ణంలో 5,024 ప్లాట్లతో కూడిన గృహ నిర్మాణాన్ని తలపెట్టింది. ఏడాది మొత్తం ఉపాధి హామీ పథకాన్ని అమల్లోకి తీసుకువచ్చింది. పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడానికి వీలుగా రూ.25 లక్షల వరకు వడ్డీ లేని రుణాలను కూడా అందిస్తున్నారు. అలాగే స్కిల్ డెవలప్‌మెంట్ శిక్షణ ద్వారా వారి జీవనోపాధికి బాటలు వేస్తోంది. ఉచిత విద్య, వైద్యం వంటి సదుపాయాలను కూడా కల్పిస్తోంది.

డీఎస్సీలో.. సర్టిఫికేట్లు

(5వ పేజీ తరువాయి)

గుంటూరు జీజీహెచ్ వైద్యుల పరిశీలనలో వెలుగుచూసింది. కొంతమంది అభ్యర్థులు 70 శాతానికిపైగా వినికిడి సమస్య ఉన్నట్లు సర్టిఫికెట్లు తెచ్చుకున్నారు. వారికి అసలు వినికిడి సమస్య లేదని వైద్యులు ధృవీకరించారు దీంతో వైకల్యం కోటాలో టీచర్ పోస్టుకు ఎంపికైన సదరు అభ్యర్థుల సర్టిఫికెట్లను పూర్తిస్థాయిలో విచారించాలని విద్యాశాఖ అధికారులు నిర్ణయించారు. మరికొందరు కంటి సమస్యలు ఉన్నట్లు చూపి ఉద్యోగాలు పొందేందుకు ప్రయత్నించగా ప్రభుత్వ ఆస్పత్రిలో సామర్థ్య పరీక్షల్లో బోగస్ అని తేలింది. ఈ బోగస్ సర్టిఫికెట్ల విషయాలను రాష్ట్రస్థాయి అధికారులకు జిల్లా అధికారులు సమాచారం ఇచ్చారు.

పేదల ఇళ్ల నిర్మాణాలకు రుణాల మంజూరులో బ్యాంకుల వెనకడుగు

- 3,802 మంది పొదుపు సంఘాల మహిళల అర్జీలు
- కేవలం 19 మందికే శాంక్షన్

గుంటూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పేదల ఇళ్ల నిర్మాణాలకు రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు ముందుకు రావడం లేదు. లబ్ధిదారులు పొదుపు సంఘాల్లో ఉన్నప్పటికీ బ్యాంకర్లు రుణం మంజూరు చేయకుండా నాన్చుతున్నాయి. ఈ కారణంగా వేల ఇళ్ల నిర్మాణాలు నిలిచిపోయాయి. దీనిపై జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు బ్యాంకర్ల సమావేశంలో తరచుగా ఆదేశాలు జారీ చేస్తున్నప్పటికీ ఆశించిన మేర ఫలితం కనిపించడం లేదు. మూడు రోజుల క్రితం పొదుపు సంఘాల సభ్యులు ఎంతమంది రుణాలు కోరుకొంటున్నారు, వాళ్లలో ఎంతమందికి రుణం ఇచ్చారు, ఇంకా ఎంతమంది అర్జీలు పెండింగ్‌లో ఉంచారనే వివరాలను బ్యాంకర్ల ద్వారా సేకరించగా కనీసం ఒక శాతం మందికి కూడా రుణాలు ఇవ్వలేదని తేలింది. ఎస్‌హెచ్‌జీలలోని 3,802 మంది సభ్యులు తమకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకొనేందుకు రుణ సదుపాయం కావాలని బ్యాంకులకు అర్జీలు సమర్పించారు. అయితే వీళ్లలో కేవలం 19 మందికే ఇప్పటివరకు రుణాలు శాంక్షన్ అయ్యాయి. ఇంకా 3,783 మందికి రూ. 22.30 కోట్లు రుణం ఇవ్వాల్సి ఉంది. దీనిపై బ్యాంకర్లు స్పందించకపోతుండటంతో ఆయా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడం ప్రశ్నార్థకంగా మారింది. దీనిపై బ్యాంకర్ల విషయంలో ప్రభుత్వం సీరియస్‌గా ఉన్నట్లు సమాచారం. జిల్లాలో 73,962 మందికి ఎన్టీఆర్ గృహనిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరుకాగా, ఇప్పటివరకు కేవలం 18,776 మాత్రమే పూర్తయ్యాయి. ఇంకా 55,186 పెండింగ్‌లో ఉన్నాయి. సెప్టెంబరు 15వ తేదీ నాటికి 11,049 ఇళ్లు పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించగా ఇప్పటివరకు 6,919 పూర్తి చేసి 63 శాతం పురోగతిని సాధించారు. తాడికొండ, తెనాలి, పొన్నూరులో పురోగతి చాలా తక్కువగా ఉంది. గుంటూరు తూర్పులో కేటాయించిన లక్ష్యం కంటే అదనంగానే ఇళ్ల నిర్మాణం జరిగాయి. కాగా, ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేందుకు స్వయం సహాయక బృందాలలోని సభ్యులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తోంది. అయితే ఈ విషయంలో జిల్లాలోని బ్యాంకులు ఏమాత్రం సహకరించడం లేదు.

2.2 కిలోల గంజాయి స్వాధీనం

మైనర్ సహా ఆరుగురి అరెస్టు

గుంటూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : స్థానిక కేవీపీ కాలనీ పరిసర ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్న తండ్రీకొడుకులతో పాటు.. కొనుగోలు చేసేందుకు వచ్చిన ఓ మైనర్ సహా నలుగురిని పోలీసులు అరెస్టు చేశారు. కొండా వెంకటప్పయ్య కాలనీకి చెందిన మందా ఆదాం, అతని కొడుకు దావీదు, రామిరెడ్డి నగర్‌కి చెందిన షేక్ ఇర్ఫాన్, శ్రీరామ్ నగర్‌కి చెందిన కటారి రాజశేఖర్, కొండా వెంకటప్పయ్య కాలనీకి చెందిన వెలివల ఇమ్మానియేల్, మరో మైనర్‌ను నగరంపాలెం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 2.2 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు శనివారం నగరంపాలెం పోలీస్ స్టేషన్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి వెస్ట్ డీఎస్పీ అరవింద్ వివరాలు వెల్లడించారు. తండ్రీ కొడుకులు ఆదాం, దావీదు ఇతర ప్రాంతాల నుంచి గంజాయి తీసుకొచ్చి విక్రయించడం వృత్తిగా పెట్టుకున్నారన్నారు. ఇప్పటికే వీరిపై అనేక కేసులు ఉన్నాయని తెలిపారు. కేవీపీ కాలనీలో గంజాయి విక్రయాలు జరుగుతున్నట్లు ఎస్పీ సతీష్ కుమార్‌కు సమాచారం అందడంతో.. నగరంపాలెం సీఐ నజీర్ బేగ్, ఎస్ఐ రాంబాబు, సిబ్బందితో కలిసి జడ్పీ క్వార్టర్స్ వెనుక ఖాళీ స్థలంలో గంజాయి విక్రయిస్తున్న ఆదాం, దావీదులను అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. వారి వద్ద గంజాయి కొనుగోలు చేసేందుకు వచ్చిన మైనర్ సహా నలుగురిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ప్రతిభ చూపిన సీఐ నజీర్ బేగ్, ఎస్ఐ రాంబాబు, సిబ్బందిని డీఎస్పీ అరవింద్ అభినందించారు. రివార్డులు ఇవ్వనున్నట్లు తెలిపారు.


వివరాలు వెల్లడిస్తున్న వెస్ట్ డీఎస్పీ అరవింద్, నగరం పాలెం సీఐ నజీర్ బేగ్ వెనుక పట్టుబడిన నిందితులు

విద్యార్థులు ఇష్టంగా చదివితే అద్భుత ఫలితాలు

ఎన్ఈసీ ఓరియంటేషన్ డేలో ప్రముఖ నవలా రచయిత యండమూరి

నరసరావుపేట కల్చరల్, ఆగస్టు,30(ఆంధ్రజ్యోతి) విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టంగా చదివితే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని ప్రముఖ నవలా రచయిత, వ్యక్తిత్వ వికాస నిపుణుడు డాక్టర్ యండమూరి వీరేంద్రనాథ్ అన్నారు. శనివారం నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన ఓరియంటేషన్ డే కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకొని, ఏకాగ్రత పెంచుకుంటే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని చెప్పారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు భయపడకుండా సవాలుగా స్వీకరించి పరిష్కరించుకోవాలన్నారు. విద్యార్థి దశలోనే లక్ష్యాలను నిర్దేశించుకొని, వాటి సాధనకు కృషి చేయాలని యండమూరి విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు మాట్లాడుతూ, విద్యార్థులు కళాశాలలోని అన్ని సౌకర్యాలను వినియోగించుకొని, ప్రముఖ సంస్థలలో ఉద్యోగాలను సంపాదించి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలన్నారు. కళాశాల వైస్‌చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి మాట్లాడుతూ, ఇంజనీరింగ్ విద్యకు సంబంధించి ప్లేస్‌మెంట్స్ లోనూ అత్యాధునిక వసతులలోనూ తమ కళాశాల దేశంలోనే ఉన్నత స్థానంలో ఉందని చెప్పారు. కళాశాల సెక్రటరి రమేశ్ మాట్లాడుతూ, విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి క్రమశిక్షణతో ఉన్నత స్థానానికి ఎదగాలన్నారు. ఓరియంటేషన్ డే సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.


ప్రముఖ నవలా రచయిత యండమూరి వీరేంద్రనాథ్‌ను సన్మానిస్తున్న కాలేజీ యాజమాన్యం


విద్యార్థుల నృత్య ప్రదర్శన


యడ్లపల్లి సాంబశివరావు


ఆరుద్ర భూలక్ష్మి


జీ నాగేశ్వరరావు

జిల్లా నేతలకు పదవులు

ఏపీ ఖాదీ విలేజ్ ఇండస్ట్రీస్, స్వచ్ఛ ఆంధ్ర, ఫారెస్ట్ కార్పొరేషన్ బోర్డు డైరెక్టర్లుగా యడ్లపల్లి, భూలక్ష్మి, నాగేశ్వరరావు

మంగళగిరి సిటీ, తాడికొండ, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం శనివారం ప్రకటించిన నాలుగు కార్పొరేషన్ల డైరెక్టర్లలో జిల్లా నేతలకు పదవులు లభించాయి. ఏపీ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ డైరెక్టర్‌గా తాడికొండ నియోజకవర్గం మోతడక గ్రామానికి చెందిన యడ్లపల్లి సాంబశివరావు నియమితులు కాగా స్వచ్ఛ ఆంధ్ర మిషన్ కార్పొరేషన్ డైరెక్టరుగా మంగళగిరికి చెందిన ఆరుద్ర భూలక్ష్మీ, ఏపీ ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్ డైరెక్టరుగా తాడేపల్లికి చెందిన జీ నాగేశ్వరరావు నియమితులయ్యారు. ఈ ముగ్గురు నేతల నియామకాలకు సంబంధించి రెండు రోజుల్లో ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు వెలువడనున్నాయి. ఈ సందర్భంగా ఏపీ ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డ్ డైరెక్టర్‌గా ఎన్నికైన యడ్లపల్లి సాంబశివరావు మాట్లాడుతూ , పార్టీ అభివృద్ధి కోసం కష్టపడిన వారికి ఎప్పుడు గుర్తింపు లభిస్తుందన్నారు. ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ బోర్డు అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. తనకు డైరెక్టర్ పదవి రావటానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు.

జిల్లా క్రికెట్ అసోసియేషన్.. అధ్యక్ష, కార్యదర్శుల అరెస్టు, బెయిల్

గుంటూరు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : గుంటూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్‌లో నిధుల దుర్వినియోగం కేసులో అధ్యక్ష, కార్యదర్శులు రమణమూర్తి, రమేష్ కుమార్‌ను పోలీసులు అరెస్టు చేసి, కోర్టులో హాజరు పరిచారు. శనివారం నిందితులకు కోర్టు బెయిల్ మంజూరు చేసింది. 2022 నుంచి జిల్లా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులుగా పట్టాభిపురానికి చెందిన మాధవపెద్ది సత్యపూర్ణ వెంకట రమణమూర్తి, బ్రాడీపేటకు చెందిన దాసరి రమేష్ కుమార్ కొనసాగుతున్నారు. ఈ కమిటీ కాలపరిమితి ఈ ఏడాది జులైతో ముగియగా.. ఆ తర్వాత జరిగిన ఎన్నికల్లో వీరే అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. అధ్యక్ష, కార్యదర్శులు ట్రెజరర్‌తో సంబంధం లేకుండానే గతేడాది జూలైలో రూ.18 లక్షలు నిధులు డ్రా చేసుకొని.. తప్పుడు బిల్లులు చూపి ఆ మొత్తం కాజేశారని ఆంధ్రప్రదేశ్ క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాసరావు ఇటీవల అరండల్ పేట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు.

ఖాళీగా అంగన్వాడీ కేంద్రాలు

- నలుగురైదుగురు పిల్లలు కూడా లేని వైనం

ప్రత్తిపాడు, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): అంగన్వాడీ కేంద్రాలు పిల్లలు లేక బోసిపోతున్నాయి. ఇప్పటికే ఎక్కువ కేంద్రాలలో ఇద్దరు, ముగ్గురు పిల్లలనే చూపుతూ కేంద్రాలను కొనసాగిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణా లోపమో.. మరే ఇతర కారణాలో తెలియదు కాని కొన్ని కేంద్రాలలో అసలు పిల్లలే కనిపించని పరిస్థితి నెలకొంది. శనివారం ప్రత్తిపాడు మండలంలోని పలు కేంద్రాలలో అసలు పిల్లలు లేకుండా ఖాళీగా కనిపించాయి. కోయవారిపాలెంలో పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న అంగన్వాడీ కేంద్రంలో పిల్లలు లేకపోవడంతో టీచర్ ఒక్కరే ఖాళీగా కూర్చున్నారు. ఇదే పరిస్థితి నిమ్మగడ్డవారిపాలెంలో కూడా కనిపించింది. ఇక తిక్కిరెడ్డిపాలెంలోని ఓసీ ఏరియాలో ఉన్న సెంటర్‌లో ఇద్దరు చిన్నారులు ఉండగా.. అక్కడ వర్కర్ మాత్రమే కేంద్రంలో ఉన్నారు. అలాగే బొర్రావారిపాలెం అంగన్వాడీ కేంద్రంలో టీచర్‌తో పాటు ఒక చిన్నారి మాత్రం ఉంది. ఇలా మండలంలో దాదాపు ఎక్కువ అంగన్వాడీ కేంద్రాలలో ప్రతి రోజూ ఇదే పరిస్థితి కనిపిస్తోంది.


పిల్లలు లేకుండా ఖాళీగా ఉన్న నిమ్మగడ్డవారిపాలెం అంగన్వాడీ కేంద్రం



స్వామిత్వ సర్వే నమోదు చేయాలి

నూజెండ్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల్లో నిర్వహిస్తున్న సమిత్వ సర్వేలో ఇళ్ళు, ఇళ్ళ స్థలాలతో కొలతలు, వివరాలను సమగ్రంగా నమోదు చేయాలని ఎంపీడీవో పీ ఉమాదేవి అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం సమిత్వ పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ పాల్గొన్నారు.

పల్నాడు వార్తలు

◆ నరసరావుపేట ◆ వినుకొండ ◆ చిలకలూరిపేట

ఆ కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్ట్‌లో పెట్టండి

● మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని

చిలకలూరిపేట, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పని చేయని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టులో పెట్టాలని మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని శనివారం అధికారు లను ఆదేశించారు. పదవీకాలం ముగియబోతున్నా తమ వార్డుల్లో పనులు కావడం లేదని మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో పలువురు కౌన్సిలర్లు గళమెత్తారు. దీంతో చైర్మన్ స్పందించి ఈ మేరకు ఆదేశించారు. ఏడాదిగా కొండ్రుపాడు ఆరిఫుల్లా నగర్, జిడ్డు కాలనీలో మురుగు కాల్వలు, కల్వర్టు నిర్మాణాలు చేపట్టలేదని 38వ వార్డు కౌన్సిలర్ జంగా సుజాత అన్నారు. ఫ్లోర్ లీడర్ గంగా శ్రీనివాసరావు జోక్యం చేసుకొని మాజీ మంత్రి రజిని ఇంటి చుట్టూ అక్రమ నిర్మాణాలు ఉన్నాయన్నారు. ప్రతి కౌన్సిల్ సమావేశంలో సమస్యను ప్రస్తావిస్తున్నా అధికారులు లెక్క చేయడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమెను చూసి భయపడుతున్నారా అంటూ మండిపడ్డారు. కౌన్సిలర్ చెమిటిగంటి పార్వతి, బేరింగ్ మౌలాలి, పాములపాటి శివకుమారి తమ వార్డుల్లోని పారిశుధ్య సమస్యలు, అక్రమ నిర్మాణాలను సమావేశంలో ప్రస్తావించారు. వీటిపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. అనంతరం అజెండాలోని 15 అంశాలను ఆమోదిస్తూ తీర్మానించారు. అమెరికా పర్యటన ముగించుకుని వచ్చిన 37వ వార్డు కౌన్సిలర్ పాములపాటి శివకుమారిని సత్కరించారు.


కౌన్సిల్ సమావేశం నిర్వహిస్తున్న చైర్మన్ షేక్ రఫాని

సుఖ వ్యాధులు, డ్రగ్స్‌పై అవగాహన ఉండాలి : డీఎంహెచ్‌వో

నరసరావుపేట లీగల్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, ప్రజలు సుఖ వ్యాధులు, డ్రగ్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని జిల్లా డీఎంహెచ్‌ఓ డాక్టర్ బి.రవి పేర్కొన్నారు. అవగాహన కోసం రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ రూపొందించిన పుస్తకాన్ని శనివారం తన కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. 60 రోజులు జిల్లాలోని వివిధ పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఎయిడ్స్‌పై ఏమైన సందేహాలు ఉంటే ఐసీటీసీ కేంద్రాల్లో పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తారని చెప్పారు. అధికారులు పాల్గొన్నారు.

వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణనివ్వాలి : ఎంఈవో

శావల్యాపురం, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణనిచ్చి మంచి ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని ఎంఈఓ ఎం.సాంబశివరావు అన్నారు. శావల్యాపురం, మతుకుమల్లి జడ్పీ పాఠశాలల్లో కాంప్లెక్స్ సమావేశాలను చైర్మన్‌లు బి.విజయలక్ష్మి, కాట్రగడ్డ మురళీమోహన్ అధ్యక్షతన శనివారం నిర్వహించారు. శావల్యాపురం కాంప్లెక్స్ సమావేశంలో ఎంఈవో పాల్గొని, మాట్లాడారు. విద్యా సంవత్సరం ప్రారంభంలో మండలంలో 140 మంది బడిబయటి పిల్లలు ఉండగా ఉపాధ్యాయులు ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రామాల్లో తిరిగి 131 మందిని పాఠశాలల్లో చేర్పడం అభినందనీయమన్నారు. కాంప్లెక్స్ సెక్రటరీలు రాజా రమేష్, ప్రసాద్ పాల్గొన్నారు.

అవసరం మేరకే ఎరువుల కొనుగోలు

రొంపిచర్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): రైతుల అవసరం మేర ఎరువులు కొనుగోలు చేయాలని మార్కెటింగ్ శాఖ ఏడీ ఉపేంద్ర కుమార్ శనివారం తెలిపారు. మండలం లోని విప్పర్ల, రెడ్డిపాలెం, సంతగుడిపాడు గ్రామాల్లోని ఎరువుల దుకాణాలను, రొంపి చర్లలోని జీడీసీఎంఎస్ గోదామును ఆయన తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీ లించారు. ఎరువులు అధిక ధరలకు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. జిల్లాలో ఎరువులు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. మార్కెట్ యార్డు లో రైతులతో మాట్లాడారు. దుకాణదారులు కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఏవో శివ లలిత ఉన్నారు.

కారు ఢీకొని గొర్రెల కాపరి మృతి

నాదెండ్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): మండలంలోని గణపవరం గ్రామ పరిధిలో కారు ఢీకొని ఓ గొర్రెల కాపరి మృతి చెందాడు. గణపవరం గ్రామానికి చెందిన ఆవుల శ్రీనివాసరావు (45) గొర్రెలు కాస్తుంటాడు. శుక్రవారం గొర్రెలను మేతకు తీసుకెళ్ళి ఇంటికి తిరిగి తీసుకొస్తుండగా చిలకలూరిపేట వైపు నుంచి గుంటూరు వైపు వేగంగా వెళ్తున్న కారు ఢీ కొట్టింది. తీవ్రంగా గాయపడ్డ శ్రీనివాసరా వును గ్రామస్థులు చికిత్స నిమిత్తం గుంటూరుకు తరలించగా శనివారం మృతి చెందాడు. ప్రమాదానికి కారణమైన కారును నాదెండ్ల పోలీసులు స్వాధీనం చేసుకొని స్టేషన్‌కు తరలించారు. ప్రమాదంలో రెండు గొర్రెలు మృత్యువాతపడగా మరికొన్ని గాయపడ్డాయి.

గణపయ్యలను దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి


వినాయకుని మండపం వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, ఆగ స్టు 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని పలు వినాయకుని మండపా లను స్థానిక ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు శనివారం సందర్శిం చారు. మద్ది మల్లయ్య వీధి, దేవిశెట్టి బజార్, పొట్టి శ్రీరాములు బజార్, బంగారు, స్టీలు కొట్ల బజార్, గోల్డ్ షాపుల బజార్, చలివేంద్రం వీధి, విశ్వబ్రాహ్మణ బజార్, భావనారుషి నగర్, 26వ వార్డులోని మండపాల్లోని గణనాథులను దర్శించుకున్నారు. పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నియోజకవర్గ టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ టీడీపీ అధ్యక్ష కార్యదర్శులు సమద్ ఖాన్, మద్దుమాల రవి, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ రమణ పాల్గొన్నారు.

● నరసరావుపేట టౌన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని మద్ది రాఘవయ్య బావి వీధి టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వద్ద యంగ్‌స్టర్స్ హెల్పింగ్ సర్వీసెస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మహావీర గణపతికి శనివారం 1,108 అరటి పండ్లతో సహస్ర అష్టోత్తర పూజ నిర్వహించారు. సాయంత్రం గరికతో సహస్ర నామార్చన పూజ, చతుర్దశ మహా మంగళ హారతులు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ కన్వీనర్ వనమా పవన్‌కుమార్ పాల్గొన్నారు.

● పట్టణంలోని పాలపాడు రోడ్డులో ఉన్న సాయి గ్రీన్ ఫీల్డ్ టవర్స్‌లో గణపతికి తమలపాకులతో శనివారం ప్రత్యేక అలంకరణ చేశారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అన్నపూర్ణ కోలాట బృందం జానపద, భక్తిగీతలకు నృత్యం చేసి అలరించారు. ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

● వినుకొండటౌన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో ఏబీఎం కాంపౌండ్‌లో గణేష్ ఉత్సవాలు వైభవపేతంగా జరుగుతున్నాయి. గణేష్ యూత్ అరుణ, మల్లేశ్వరి, శిరీష, జానకి, మహేశ్వరి నిర్వహిస్తున్నారు. శనివారం అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. రైల్వేస్టేషన్ రోడ్డులోని మొదటి బజారులో మహిళలు ప్రత్యేకంగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అన్నదానం చేపట్టి, ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు.

● చిలకలూరిపేట, ఆగస్టు 30(ఆంధ్రజ్యోతి): వినాయక చవితి సందర్భంగా పట్టణ పరిధిలో ఏర్పాటైన సుమారు 258 వినాయకుని విగ్రహాల్లో శనివారం ఒక్క రోజే 82కు పైగా విగ్రహాలను నిమజ్జనం జరిగింది. ఒగేరు, కుప్పగంజి వాగులలో విగ్రహాలను నిమజ్జనం చేశారు. పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

● నాదెండ్ల : మండలంలోని పలు గ్రామాల్లో వినాయక విగ్రహాలను శనివారం రాత్రి నిమజ్జనానికి తరలించారు. సాతులూరు, నాదెండ్ల, గణపవరం, సంక్రాంతి పాడు, చందవరం తదితర గ్రామాల్లోని సుమారు 20కి పైగా విగ్రహాలను ఆయా గ్రామాల్లో బాణ సంచా పేలుస్తూ ఊరేగింపు నిర్వహించారు. కుప్పగంజి, అమరావతి, ఓడరేవు తదితర చోట్ల నిమజ్జనం చేసేందుకు తరలించారు.

● రొంపిచర్ల, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి): కొనకంచివారి పాలెంలో తూర్పు బజారులో ఏర్పాటు చేసిన గణనాథునికి శుక్రవారం రాత్రి రూ.27 లక్షల నగదుతో అలంకరణ చేశారు. రూ.500, రూ.200, రూ.100 కరెన్సీ నోట్లను ఇందుకు ఉపయోగించారు. స్వామి వారిని భక్తులు దర్శించుకున్నారు. రొంపిచర్ల, వీరవట్నం గ్రామాల్లో గణనాథుని విగ్రహాలు నిమజ్జనానికి తరలి వెళ్లాయి.


కరెన్సీ అలంకరణలో వినాయకుడు

● శావల్యాపురం,ఆగస్టు30(ఆంధ్రజ్యోతి): మండలంలోని గుంటుపాలెం రామాలయం వద్ద సీనియర్ టీడీపీ నేత డాక్టర్ అన్నవరపు వీరాంజనేయులు, గ్రామనేత పచ్చవ శ్రీనివాసరావు, శాలి వాహనుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం నిమజ్జన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం వినాయక విగ్రహం వద్ద నిర్వహించిన స్వామివారి లడ్డూ వేలంలో అన్నవరపు కొండగురునాథం అత్యధికంగా రూ.2,02,000కు దక్కించుకొన్నారు. గ్రామానికి చెందిన షేక్ కాశింబీ కుమార్తె యూఎస్‌ఏ నివాసి అనూష వినాయక విగ్రహాన్ని విరాళంగా సమర్పించగా, స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని పోలూరి జనార్దన్ సమర్పించినట్లు కమిటీ సభ్యులు తెలిపారు.

సంతృప్తిగా పేదలకు కంటి వైద్య సేవలు

● చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు


రోగులనుద్దేశించి మాట్లాడుతున్న జీవీ

వినుకొండ, ఆంధ్రజ్యోతి): పేదల కంటి వైద్యానికి శంకర్ కంటి ఆసుపత్రితో కలిసి శివ శక్తి ఫౌండేషన్ తరఫున అంది స్తున్న సేవలు ఎంతో సంతృప్తిని స్తున్నాయని ప్రభుత్వ చీఫ్ విప్, విను కొండ ఎమ్మెల్యే జీవీ ఆంజ నేయులు పేర్కొన్నారు. వినుకొండలోని గంగినేని కల్యాణ మండపంలో శని వారం శివశక్తి లీలా అండ్ అంజన్ ఫౌండేషన్, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో.. శంకర కంటి ఆస్పత్రి సౌజన్యంతో కంటి శుక్లాల శస్త్ర చికిత్స చేయించుకున్న వారికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించారు. వారికి కళ్లజోళ్లు పంపిణీ చేశారు. చీఫ్‌విప్ జీవీ మాట్లాడుతూ శివశక్తి ఫౌండేషన్ 28 ఏళ్లుగా పేదలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలి పారు. తన కుమారుడు, మనవడి హయాంలో కూడా నిరంతరాయంగా అవి కొనసాగుతాయని తెలిపారు. జిల్లాలో తనను మూడుసార్లు అత్యధిక మెజార్టీ తో గెలిపించిన ప్రజల ఎంతో బాధ్యత ఇచ్చారన్నారు. ఇటీవలే పీ-4లో భాగం గా స్థానికంగా 100 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న విషయాన్ని గుర్తుచేశారు. మరో వంద కుటుంబాలను దత్తత తీసుకుంటామని తెలిపారు.

పోటీ పరీక్షల సన్నద్ధానికి ఏర్పాట్లు

నరసరావుపేట టౌన్, ఆగస్టు 30 (ఆంధ్రజ్యోతి) : పోటీ పరీక్షల అభ్యర్థులు గ్రంథాలయానికి వచ్చి సన్నద్ధమయ్యేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు గ్రంథాలయ సంస్థ ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యదర్శి వంకవారి సుబ్బరత్నమ్మ పేర్కొన్నారు. శనివారం నరసరావుపేటలోని పల్నాడు రోడ్డులో ఉన్న శాఖ గ్రంథాలయంలో ఆమె వార్షిక తనిఖీ నిర్వహించారు. గ్రంథాలయ అధికారి యడ్లపాటి రాధ, సిబ్బంది కోటేశ్వరి, సునీల పాల్గొన్నారు.

ఘనంగా ఓరియంటేషన్ డే

నరసరావుపేట రూరల్, ఆగస్టు 30, (ఆంధ్రజ్యోతి): నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులకు 28వ ఓరియంటేషన్ కార్యక్రమం నిర్వహించినట్లు వైస్ చైర్మన్ మెట్టపల్లి చక్రవర్తి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ సాంకేతిక అంశాల పట్ల అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, డాక్టర్ సునీల్, డాక్టర్ హరికృష్ణ, డాక్టర్ పొన్నాల లక్ష్మి పాల్గొన్నారు.

